


www.aksharamtelugudaily.com

సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

బుధవారం 1 జనవరి 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 271 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## జనవరి 4న రేవంత్ కేబినెట్ సమావేశం



# ఏడాది చివరిలోనూ హడలెత్తించిన హైడ్రా

హైదరాబాద్, డిసెంబర్ 31 (అక్షరం న్యూస్):
ఈ ఏడాది చివరి రోజు కూడా కూల్చివేతలతో హైడ్రా హడలెత్తిస్తోంది. ఖాజాగూడ చెరువు బఫర్ జోన్‌లో నిర్మించిన ఆక్రమణలను మంగళవారం నాడు హైడ్రా కూల్చివేసింది. నాలుగు ఎకరాల్లో వేసిన ఫెన్సింగ్‌ను తొలగించింది. 20కి పైగా దుకాణాలను హైడ్రా సిబ్బంది తొలగించింది. అయితే నోటీసులు ఇచ్చిన 24 గంటల్లోనే దుకాణాలను ఎలా ఖాళీ చేయాలంటూ వ్యాపారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీంతో భారీ పోలీసు బందోబస్తు మధ్య ఆక్రమణల తొలగింపు కొనసాగుతోంది. అయితే ఖాజాగూడ కూల్చివేతల వద్ద తీవ్ర ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. ఎన్నో ఏళ్లుగా ఉన్న తమ నిర్మాణాలు ఎలా కూల్చివేస్తారంటూ బాధితులు ఆందోళన వ్యక్తం చేశారు. హడావుడిగా కూల్చివేతలు చేసి తమను



# రైతు భరోసాపై కీలక అప్‌డేట్..

### మంత్రి తుమ్మల ఏమన్నారంటే..



ఖమ్మం: రైతు భరోసా మీద తెలంగాణ ప్రభుత్వం ఇప్పటి వరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. సత్తుపల్లి శివారు వ్యవసాయ క్షేత్రంలో ఇవాళ(మంగళవారం) మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మంత్రి తుమ్మల మాట్లాడుతూ... తెలంగాణ ప్రభుత్వం ఏడాది పాలనలో రూ. 21 వేల కోట్ల రుణామాఫీ, రూ.7,625 వేల కోట్ల రైతు బంధు, రూ. 3 వేల కోట్ల రైతు భీమా ఇచ్చిందని ప్రకటించారు. సన్న ధాన్యానికి బోనస్ ఇచ్చామని స్పష్టం చేశారు. పంట వేసిన ప్రతి రైతుకు రైతు భరోసా ఇవ్వాలనేదే స్థూలంగా తమ ప్రభుత్వం ఆలోచన అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.
రైతు భరోసా మీద ఎలాంటి నిబంధనలు కానీ పంట వేయనటువంటి రైతులను

# కేటీఆర్ జైలుకెళ్లడం ఖాయం

### కేటీఆర్‌పై మంత్రి కోమటిరెడ్డి షాకింగ్ కామెంట్స్

హైదరాబాద్: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌పై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సెటైరికల్ కామెంట్స్ చేశారు. కేటీఆర్ రెండు రోజులు ఎంజాయ్ చేయనివ్వండి అని అన్నారు. కొత్త సంవత్సరం రోజు కేటీఆర్‌ను బాధ పెట్టకండి అని చెప్పారు. న్యూ ఇయర్ రోజు ఎంజాయ్ చేయనీయాలని అన్నారు. కేటీఆర్ గురించి 3, 4 వ తేదీల్లో చూద్దామని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి షాకింగ్ కామెంట్స్ చేశారు. జలసౌధలో ఇవాళ(మంగళవారం) నీటిపారుదల శాఖ అధికారులతో మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నల్గొండ పార్లమెంటు పరిధిలోని నీటిపారుదల ప్రాజెక్టులపై సమీక్షించారు. ఈ సమీక్ష సమావేశంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేశారు.
నల్గొండ ప్రజల దశాబ్దాల కల ఎస్ఎల్‌బీసీ(%వాాదీజ%) ప్రాజెక్ట్ అని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. అధికారులు నిర్లక్ష్యంగా ఉంటే కాంట్రాక్టర్లు పనిచేయరని హెచ్చరించారు.



### మీ రాజకీయాల కోసం చిత్ర పరిశ్రమను

# వాడుకోవద్దు..





కేటీఆర్ వ్యాఖ్యలపై దిల్‌రాజు రియాక్షన్ ఇదే..
సంధ్య థియేటర్ తొక్కిలాస ఘటన సినిమా ఇండస్ట్రీతోపాటు.. రాజకీయాలను సైతం కుదిపేస్తోంది.. అల్లు అర్జున్ ఘటనపై కొన్ని రాజకీయ పార్టీలు రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తున్నాయి.. ఈ తరుణంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. కావాలనే అల్లు అర్జున్ ను అరెస్టు చేశారని.. కక్షపూరితంగా వ్యవహరించారంటూ విమర్శలు చేస్తున్నారు.. ఇటీవల సినీ ఇండస్ట్రీలోని ప్రొడ్యుసర్లు, డైరెక్టర్లు, పలువురు నటులు సీఎం రేవంత్ రెడ్డితో భేటీ అయిన విషయం తెలిసిందే.. ఈ భేటీపై కూడా స్పందించిన కేటీఆర్ పలు వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్ వ్యాఖ్యలపై తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ( %ఖీణజ% ) చైర్మన్ దిల్ రాజు స్పందించారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డితో జరిగిన తెలుగు చిత్ర పరిశ్రమ సమావేశంపై మాజీ మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు చాలా బాధాకరం అంటూ %ఖీణజ% చైర్మన్ దిల్ రాజు పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం ప్రకటన విడుదల చేశారు.

# సంకాంత్రి వేళ.. ప్రయాణికులకు గుడ్ న్యూస్ చెప్పిన ఆర్టీసీ

హైదరాబాద్, డిసెంబర్ 31: సంక్రాంతి పండుగ పురస్కరించుకొని ప్రయాణికులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక చర్యలు చేపడుతోన్నట్లు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వెల్లడించింది. ప్రయాణికుల సౌకర్యార్థం 6,432 ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు వివరించింది. 557 బస్సు సర్వీసులకు ముందస్తు రిజర్వేషన్ సౌకర్యం కల్పించినట్లు తెలిపింది. జిల్లాల నుంచి హైదరాబాద్‌కు ప్రత్యేకంగా ఎలక్ట్రిక్ బస్సులు నడుపుతున్నామని సంస్థ పేర్కొంది.
అందుకోసం హైదరాబాద్ మహానగరంలో అత్యంత రద్దీ ప్రాంతాలైన ఎంజీబీఎస్, జేబీఎస్, ఉప్పల్ క్రాస్ రోడ్స్, ఆరాంఘర్, ఎల్బీనగర్ క్రాస్ రోడ్స్, కేపీహెచ్‌బీ, బోయిన్‌పల్లి, గచ్చిబౌలి తదితర ప్రాంతాల నుంచి ప్రత్యేక బస్సులను నడపనున్నట్లు ప్రకటించింది. ఆయా ప్రాంతాల్లో ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసేలా ఆర్టీసీ అధికారులను నియమించామని తెలిపింది. ఈ సంక్రాంతికి కరీంనగర్, నిజామాబాద్, వరంగల్ నుంచి ఎలక్ట్రిక్ బస్సులు ప్రయాణికుల కోసం అందుబాటులో ఉంచేలా ప్లాన్ చేస్తున్నామని వివరించింది. అందుకోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామంది.

గత ఏడాది సంక్రాంతి సందర్భంగా 4,484 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాలని ప్రణాళికలు సిద్ధం చేసుకోగా.. ప్రయాణికుల రద్దీ అధికంగా ఉందని గుర్తు చేసింది. ఈ నేపథ్యంలో 5,246 బస్సులను నడిపినట్లు పేర్కొంది. గత సంక్రాంతి పండగ సమయంలో అనుభవాన్ని దృష్టిలో పెట్టుకొని.. ఈ సారి 6,432 ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేస్తున్నామని వివరించింది. 2025, జనవరి



# ఏడాది చివరిలోనూ హడలెత్తించిన హైడ్రా

రోడ్డు మీద పడేసారంటూ ఆవేదన చెందుతున్నారు. నోటీసులు ఇచ్చినప్పటికీ అక్కడి వ్యాపారాలు దుకాణాలను ఖాళీ చేయలేదు. దీంతో ఈరోజు ఉదయమే జేసీబీలతో వచ్చిన హైడ్రా సిబ్బంది.. కూల్చివేతలు చేపట్టింది. దుకాణాల్లోని సామానులను తీసుకునే సమయం కూడా వ్యాపారులకు హైడ్రా ఇవ్వని పరిస్థితి. సామాన్లతో పాటు హైడ్రా కూల్చివేతలు కొనసాగుతున్నాయి. దీంతో కూల్చివేతల్లో దుకాణాల్లో ఉన్న ఫ్రిజ్‌లు, టీవీలు, విలువైన సామాగ్రి ధ్వంసమయ్యాయి.

ఖాజాగూడా భగీరథమ్మ చెరువు ఆక్రమణలపై హైడ్రాకు స్థానికులు ఫిర్యాదు చేశారు. స్థానికుల ఫిర్యాదు మేరకు ఖాజాగూడా భగీరథమ్మ చెరువుపై నిర్మించిన అక్రమ నిర్మాణాలను హైడ్రా సిబ్బంది పరిశీలించారు. ఆక్రమణలు నిజమే అని నిర్ధారించిన హైడ్రా... అక్కడి వ్యాపారులకు నోటీసులు జారీ చేసింది. నోటీసులు ఇచ్చిన అనంతరం కూల్చివేతలకు సిద్ధపడింది హైడ్రా. అనుకున్న విధంగానే ఈరోజు ఉదయం ఆ ప్రాంతానికి చేరుకున్న హైడ్రా సిబ్బంది చెరువుపై అక్రమ నిర్మాణాలు కూల్చివేతలు చేపట్టింది.
జేసీబీల సాయంతో ఆక్రమణలను తొలగించే పనిలో పడింది హైడ్రా. హైడ్రా సిబ్బందిని అడ్డుకునేందుకు వ్యాపారులు యత్నించారు. నోటీసులు ఇచ్చిన తక్షణమే కూల్చివేతలా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అయినప్పటికీ హైడ్రా సిబ్బంది తమ కూల్చివేతలను కొనసాగించారు. భారీగా పోలీసులు అక్కడకు చేరుకున్నారు. కూల్చివేతలకు ఎలాంటి ఆటంకం కలుగకుండా చర్యలు చేపట్టారు. దీంతో భారీ భద్రత నడుమ కూల్చివేతలు చేపట్టారు హైడ్రా సిబ్బంది.

# మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్‌ల సర్వీసులు ఎంతో అమూల్యమైనవని...

### ప్రతి విలేజ్ లో వారి సర్వీస్ విధిగా ప్రజలకు అందే విధంగా చూడాలి.. ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ బి.కళావతిభాయ్

ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 31 (అక్షరంన్యూస్)

మంగళవారం ఐ డి ఓ సి లో గల సమావేశ మందిరంలో మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ కి రివ్యూ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో
జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ బి.కళావతిభాయ్ మాట్లాడుతూ మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ (%మీనూ%) ల సర్వీసులు ఎంతో అమూల్యమైనవని ప్రతి విలేజ్ లో వారి సర్వీస్ విధిగా ప్రజలకు అందే విధంగా చూడాలని ప్రతి ఒక్క గర్భిణీ, చిన్న పిల్లల్ని ప్రతి ఒక్కరిని కూడా చూడాలని ఓపి ఎంటర్ చేయాలని వారికి సంబంధించిన రికార్డ్స్ కూడా మైంటైన్ చేయాలని అలాగే మెడిసిన్స్ ని వారికి సంబంధించిన రాకులలో మెయింటెన్ చేస్తూ మ్యానుఫ్యాక్చరింగ్ డేట్ అండ్ ఎక్స్పైరీ డేట్ తప్పనిసరి గుర్తించి స్లిప్పులు అరేంజ్ చేసి ఆ రాకులో సంబంధించి ఉంచాలని అన్ని ఫార్మేట్స్ ని రికార్డ్స్ విధిగా నిర్వహించాలని ప్రతి ఒక్కరు కూడా ఓపి స్లిప్పుల్ని వినియోగిస్తూ పేషెంట్స్ కి అందజేయాలని వారికి సంబంధించిన ఇన్ఫర్మేషన్ మొత్తం ఓపి స్లిప్పులు ద్వారా వారికి ఇవ్వాలని మెడిసిన్ కూడా సక్రమంగా అందించి ఫాలో అప్ చేయాలని, వాటర్, చైర్స్, రాక్స్, బుక్స్, రిజిస్టర్స్, నెట్ కనెక్షన్ వారికి వచ్చిన బడ్జెట్ని అందుబాటులో తీసుకొని వాటి నుంచి ఉపయోగించాలని రసీదులు మెయింటైన్ చేయాలని, డ్రై డే ఫ్రైడే తప్పకుండా పాటించాలని మార్నింగ్ ఓపి డ్యూటీని నిర్వహించి మధ్యాహ్నం ఫీల్డ్ కి తప్పనిసరి వెళ్లాలని ఫేషియల్ అటెండెన్స్ ఇన్ టైం లో రెగ్యులర్ గా ఉండాలని పేర్కొన్నారు. %ణఎ.ణవీడనూ% డాక్టర్ సైదులు మాట్లాడుతూ తల్లి బిడ్డ క్షేమంగా ఉండాలని తల్లికి గర్భిణీ ఆయన దగ్గర నుంచి పూర్తిగా సర్వీసెస్ అందించాలని అలాగే బిడ్డలకు పూర్తిగా ఇమినేషన్ అందించాలని తల్లి బిడ్డ పూర్తి బాధ్యత వారిదేనని తల్లికి నార్మల్ డెలివరీస్ అయ్యే విధంగా ప్రోత్సహించాలని నార్మల్ డెలివరీస్
దగ్గర నుంచి తల్లిని బిడ్డని సంరక్షించే
బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని తెలియజేశారు. మానవత్వంతో నిర్వహించాలని తెలిపారు. పిఓ.ఎన్ సిడి డాక్టర్ రామారావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా ఓపి స్లిప్పుల్ని వినియోగిస్తూ పేషెంట్స్ కి అందజేయాలని వారికి సంబంధించిన ఇన్ఫర్మేషన్ మొత్తం ఓపి స్లిప్పులు ద్వారా వారికి ఇవ్వాలని మెడిసిన్ కూడా సక్రమంగా అందించి ఫాలో అప్ చేయాలని, మనము నిర్వహించే ప్రతి పనిని సక్రమంగా చేయనట్లయితే మనకి ఎవరైనా స్టేట్ ఆఫీసర్ గానీ జిల్లా కలెక్టర్స్ గానీ వచ్చినప్పుడు మనము ఎలాంటి ఇబ్బందులు పడకుండా, ప్రతి ఒక్కరు కూడా చిత్తశుద్ధితో ఆత్మ అభిమానంతో మన



ఓపి, ఫీల్డ్ డ్యూటీ కి వెళ్లి సర్వీసెస్ నిర్వహించి రిపోర్ట్స్ మొత్తం పూర్తిగా మెయింటైన్ చేయాలని తెలియజేశారు. బడ్జెట్ కూడా పూర్తిగా వినియోగిస్తూ రసీదులు మెయింటైన్ చేస్తూ, తీర్మానించిన తర్వాత మాత్రమే ప్రతి ఒక్క పైసా కూడా తీయాలని వాటిని బాధ్యతగా వినియోగించాలని డ్యూటీస్ నిర్వహించాలని తెలియజేశారు. 12 టైప్స్ ఆఫ్ సర్వీసెస్ విధిగా నిర్వహించాలని సక్రమంగా ప్రజలలో వ్యాధులు ప్రబలకుండా భయాందోళనలు చెందకుండా ప్రతి ఒక్కరి బాధ్యత మీపై ఉందని, బీపీలు గాని ఏవైనా చెకప్ చేయడం వారి హెల్త్ కి సంబంధించిన ప్రతి మెడిసిన్ వారికి అందజేయడం మీయొక్క బాధ్యతని నీ బాధ్యతను మర్చిపోకుండా ఎంతో ఔదార్యంతో సేవలు ఉన్నతంగా అందించాలని తెలియజేయడం జరిగింది. %లూ.జ౧×% డాక్టర్
చందు నాయక్ మాట్లాడుతూ మీకు అందించే బడ్జెట్ ప్రతిదీ కూడా విధిగా మీరు ఉపయోగించినట్లయితే మళ్లీ కొత్త బడ్జెట్ వచ్చే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరు కూడా తీర్మానం చేసిన తర్వాత బడ్జెట్ని ఉపయోగించాలని మీకు సంబంధించిన బుక్స్ గాని, రాక్స్ గాని, ప్రతి ఐటమ్ ని కొనుక్కోవచ్చని ప్రతిదీ కూడా రసీదు తీసుకొని మెయింటైన్ చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో డెమో సాంబశివరెడ్డి, డీపీవో దుర్గ మరియు సిబ్బంది పాల్గొన్నారు.


## శౌర్య దివాస్‌ను ఘనంగా జరుపుకోవాలి

### సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్




జ్యోతి నగర్ ఎన్టిపిసి, డిసెంబర్ 31: పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
బీమా కోరేగావ్ యుద్ధ వీరుల పోరాటపటిమను గుర్తు చేసుకుంటూ 207 వ శౌర్య దివస్ ను రాష్ట్రమంతా ఘనంగా జరుపుకోవాలని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్ మంగళవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. కుల వ్యవస్థ దుర్మార్గపు అణచివేత, వివక్ష, అంటరాని తనం నుండి విముక్తి పొందడానికి మహార్ పీడిత కులానికి చెందిన ఐదు వందలమంది సైనికులు 1818 జనవరి ఒకటవ తేదీ నాడు బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీ తరఫున రెండవ బాజీరావు పీష్వా సైన్యంతో భీమానది ఒడ్డున వీరోచితంగా పోరాడి విజయం సాధించారని తెలిపారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఈ దేశ రాజ్యాంగంలో దళితులకు హక్కులను పొందుపర్చడంతో పాటు కుల వర్గ పీడన అంతం కావాలని ఆశించి స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం ప్రాతిపదికన మహిళలు, దళితులు, ఆదివాసులు, మైనారిటీలతో కూడిన బహుజన సమాజపు విముక్తికై వినూత్న మార్గంలో పోరాడారన్నారు. మళ్లీ మనువాదం పూర్తి స్థాయిలో జడలు విప్పుకునే అవకాశం ఉందని, అందుకే బహుజన సమాజం బీమా కోరేగావ్ స్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు.

## నూతనసంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/డిసెంబర్ 31/అక్షరం న్యూస్: ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో ని సహకార సంఘ భవనంలో మంగళవా రం 2025వ నూతన సంవత్సర సహకార సంఘం క్యాలెండర్ ను సొసైటీ అధ్యక్షుడు ఏగుల నర్సింలు సొసైటీ ఉపాధ్యక్షులు ప్ర శాంత్ గౌడ్ తో కలిసి ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈఓ విశ్వనాథం సొసైటీ డైరెక్టర్లు మర్రి ప్రకాష్ లక్ష్మణ్ నాయ క్ బాల్రాజ్ తదితరులు సొసైటీ సిబ్బంది పా ల్గొన్నారు

## పోచారం కాలువ నీటి విడుదల వాయిదా



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/డిసెంబర్ 31/అక్షరం న్యూస్: నాగిరెడ్డిపేట్ పరిధిలోని ఏ జోన్ యాసంగి పంటకు జనవరి 1న సాగు నీటిని విడుదల చేయాల్సి ఉండగా అని వార్య కారణాలవల్ల వాయిదావేసినట్లు నీ టిపారుదల శాఖ డి ఈ వెంకటేశ్వర్లు తెలి పారు జనవరి 3 లేదా 4 వరకు నీటి విడు దల వాయిదా పడిందని సరైన తేదీని తెలి యజేస్తామని అన్నారు

## నీటి సమస్యను తీర్చిన మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్

కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/డిసెంబర్ 31/అక్షరంన్యూస్:ఎల్లారెడ్డిమున్సిపాలిటీలోని 6వ వార్డు ఎస్సీ కాలనీలో గత కొన్ని రోజు లుగా నీటి ఎద్దడి ఉండడంతో మున్సిపల్ కౌన్సిలర్ సంఘని బాలమణి పోచయ్య స మస్యను గుర్తించి మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ దృష్టికి తీసుకుని వెళ్లారు సోమవా రం మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్6వ వా ర్డులో పర్యటించి వార్డు ప్రజలతో మాట్లాడి బోరు బావిలో నూతన సింగిల్ ఫేస్ మోటా ర్ ను బిగించి ప్రజలనీటి సమస్యను తీర్చా రు ఈ కార్యక్రమంలో చైర్మన్ పద్మ శ్రీకాంత్ తో పాటు వార్డ్ కౌన్సిలర్ సంఘని భాలమ ని పోచయ్య 12వ వార్డు కౌన్సిలర్ నీలకం ఠం కాంగ్రెస్ నాయకులుమంచిర్యాల విద్యా సాగర్ పోచయ్యతో పాటు కాలనీ వాసులు పాల్గొన్నారు



## కేటీఆర్ జైలుకెళ్లడం ఖాయం

కాంట్రాక్టర్ పని చేయకపోతే సంబంధిత మంత్రికి చెప్పాలన్నారు. దయచేసి అధికారులు కంటితుడుపు పనులు చేసే ప్రయత్నం చేయొద్దని వార్నింగ్ ఇచ్చారు. అధికారులు సీరియస్‌గా పని చేస్తే అనుకున్న సమయానికి ప్రాజెక్ట్ పూర్తి చేయొచ్చని చెప్పారు. %ూాదీజ% ప్రాజెక్ట్ 4 లక్షల ఎకరాలకు నీళ్లిచే ప్రాజెక్ట్ అని వివరించారు.

%ూాదీజ%, బ్రాహ్మణవెల్లాంల ప్రాజెక్ట్‌లు తనకు తొలి ప్రాధాన్యమన్నారు. %ూాదీజ% ఒక వరల్డ్ వండర్.. %ూాదీజ% పూర్తయితే.. ప్రపంచమంతా వచ్చి చూస్తుందని అన్నారు. అధికారులు చాలా బాధ్యతతో పని చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. తన బ్రదర్ 26 బోర్లు వేసినా నీళ్లు రాలేక వేసిన పంట వదిలేశారని.. నల్గొండ అంత విపత్కర పరిస్థితిలో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. %ూాదీజ% ప్రాజెక్ట్‌కు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఇరిగేషన్ మంత్రి, డిప్యూటీ సీఎం అందరూ సపోర్ట్ చేస్తున్నారన్నారు. అమెరికా ఇంజనీర్లతో కలిసి పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ ప్రాజెక్ట్ కోసం ఏం కావాలన్నా చేసే మంత్రి ఉన్నారని గుర్తుచేశారు. చిన్న చిన్న సమస్యలతో పనులు ఆపడంపై మంత్రి కోమటిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంత ఆలస్యం అయితే. అంత ఖర్చులు పెరుగుతాయన్నారు. అమెరికన్ ఇంజినీర్లు ఆనాడు మిషన్ అమర్చిన రోజు మూడు రోజులు ప్రాజెక్ట్ దగ్గరే ఉన్నానని చెప్పారు. %ూాదీజ% పూర్తి అయితే, ఫర్ షోర్ నుంచి... నీళ్లు తీసుకోవచ్చని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు.

%ూాదీజ% ప్రపంచంలోనే అతిపొడవైన నీటిపారుదల టన్నెల్ అని తెలిపారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డితో కొట్లాడి తాను 2005లో పాలన అనుమతి ఇప్పించానని గుర్తుచేశారు. %ూాదీజ% పనులు మొదలు పెట్టామని చెప్పారు. బీఆర్ఎస్ హయాంలో పదేళ్లు వృథా చేశారని మండిపడ్డారు. మార్చిలో %ూాదీజ% పనులు మొదలవుతాయని తెలిపారు. 20నెలల్లో టన్నెల్ తవ్వకం పనులు పూర్తి అవుతాయిని చెప్పారు. నల్గొండను రాబోయే నాలుగేళ్లలో ఉభయ గోదావరి జిల్లాలను మించి సస్య శ్యామలం చేస్తామని అన్నారు. ఆంధ్ర పాలకులే నల్గొండకు న్యాయం చేశారని చెప్పారు. పదేళ్లు నల్గొండ జిల్లాకు బీఆర్ఎస్ అన్యాయం చేసిందని ధ్వజమెత్తారు. వేముల ప్రశాంత్ రెడ్డి ఫామ్ హౌస్‌కు, ప్రగతి భవన్‌కు మంత్రిగా పనిచేశారని విమర్శించారు. ఆయనకు రోడ్ల గురించి ఏం తెలుసు అని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎద్దేవా చేశారు.

కేసీఆర్ హయాంలో ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయలేదు: మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

కేసీఆర్ హయాంలో ఒక్క ప్రాజెక్టు పూర్తిగా నిర్మాణం చేయలేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. గత ప్రభుత్వంలో రూ.1.81 లక్షల కోట్లు ఖర్చు చేసి...నామమాత్రం ఆయకట్టు మాత్రమే చేశారని చెప్పారు. పాలమూరు రూ.27వేలు, సీతారామ ప్రాజెక్టు రూ.8వేలు ఖర్చు చేసి ఒక్క ఎకరా ఆయకట్టు కూడా ఇవ్వలేదన్నారు. 800 టీఎంసీల తెలంగాణకు 299 టీఎంసీ, ఆంధ్రాకు 519 టీఎంసీ గతంలో ఒప్పుకున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 500 టీఎంసీ నీళ్ల కోసం సర్కార్ ఫైట్ చేస్తోందని చెప్పారు. సమక్క సారలమ్మ 44 టీఎంసీలు త్వరలోనే క్లియర్ కాబోతున్నాయన్నారు.. రాబోయే ఐదేళ్లలో రికార్డు స్థాయిలో కొత్త ఆయకట్టు తేవాలని ముందుకు వెళు న్నామని చెప్పారు. 18వందల లష్కర్‌లను ఔట్ సోర్సింగ్ పద్ధతిలో నియమించబోతున్నామని తెలిపారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టు వచ్చేలా ప్రణాళికలు చేస్తున్నామన్నారు.ఇరిగేషన్ శాఖలో పదోన్నతులు వచ్చే పది నెలల్లో పూర్తి చేస్తామన్నారు. అధికారులు బాధ్యతగా ఉండకపోతే కఠినమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఎమ్మెల్యే ఫిర్యాదు మేరకు మిర్యాలగూడ ఏఈఈ సస్పెండ్ చేస్తున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

## రైతు భరోసాపై కీలక అప్‌డేట్..

తగ్గించటం కోసం చేసే ప్రయత్నం కానీ తమ ప్రభుత్వం ఇంత వరకు ఏ విధమైన ఆలోచన చేయలేదని అన్నారు. కేబినెట్ సబ్ కమిటీ కేవలం విధి విధానాల మీద చర్చించడం మాత్రమే చేశామన్నారు. ఈ రోజు ఈ నిమిషం వరకు రైతు భరోసాపై ఎలాంటి నిర్ణయం చేయనటువంటి ప్రభుత్వంపై ప్రసార సాధనాల ద్వారా కానీ ప్రతి పక్షాలు దుష్ప్రచార చేసే ఆలోచన చేయొద్దని తెలిపారు. రైతు భరోసాపై తాము చేసిన చర్చల ఫలితాలను కేబినెట్‌లో పెడతామని అన్నారు. రైతు భరోసాపై కేబినెట్ నిర్ణయమే తుది నిర్ణయమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

## మీ రాజకీయాల కోసం చిత్ర పరిశ్రమను వాడుకోవద్దు..

సీఎం రేవంత్ రెడ్డితో జరిగిన సమావేశం ఒకరిద్దరితో చాటుమాటున జరిగిన వ్యవహారం కాదని.. ఇది అందరికీ తెల్సిందేనంటూ దిల్ రాజు పేర్కొన్నారు. తెలుగు చిత్ర పరిశ్రమ బాగోగుల గురించి అత్యంత స్నేహపూర్వకంగా, ఎలాంటి దాపరికాలు లేకుండా జరిగిన ఈ సమావేశం పట్ల తెలుగు చిత్ర పరిశ్రమ చాలా సంతృప్తిగా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి పయనంలో తెలుగు చిత్ర పరిశ్రమ భాగస్వామ్యాన్ని గుర్తించి.. రాష్ట్రాభివృద్ధికి, సామజిక సంక్షేమానికి, తమ బాధ్యతగా తగిన సహకారం అందజేయాలని సీఎం రేవంత్ రెడ్డి కాంక్షించారన్నారు
హైదరాబాదును గ్లోబల్ ఎంటర్టైన్మెంట్ హబ్ గా తీర్చదిద్దాలనే సీఎం బలమైన సంకల్పాన్ని తెలుగు చిత్ర పరిశ్రమ ప్రతినిధులుగా మేమందరం స్వాగతించడం జరిగిందన్నారు. అనవసర వివాదాల్లోకి తెలుగు చిత్ర పరిశ్రమను లాగి, పరిశ్రమకు లేనిపోని రాజకీయాలను ఆపాదించొద్దని సూచించారు. రాజకీయ దాడి, ప్రతిదాడులకు దయచేసి పరిశ్రమను వాడుకోవద్దని అందరిని కోరుతున్నామని దిల్ రాజు పేర్కొన్నారు.


లక్షలాది మందికి జీవనోపాధి కల్పిస్తున్న తెలుగు చిత్ర పరిశ్రమకు అన్ని ప్రభుత్వాల సహకారం, ప్రజలందరి ప్రోత్సాహం ఎప్పటికీ ఉంటుందని ఆశిస్తున్నామంటూ దిల్ రాజు ప్రకటనలో పేర్కొన్నారు.

## సంక్రాంత్రి వేళ.. ప్రయాణికులకు గుడ్ న్యూస్ చెప్పిన ఆర్టీసీ

9వ తేది నుంచి 15 వ తేది వరకు ఈ ప్రత్యేక బస్సులు ప్రయాణికులకు అందుబాటులో ఉంటాయని సంస్థ స్పష్టం చేసింది.

అలాగే హైదరాబాద్ నుంచి ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక బస్సులను సంస్థ నడుపుతోందని వివరించింది. ప్రధానంగా అమలాపురం, కాకినాడ, కందుకూరు, నర్సాపురం, పోలవరం, రాజమండ్రి, రాజోలు, ఉదయగిరి, విశాఖపట్నం, నెల్లూరు, ఒంగోలు, గుంటూరు, విజయవాడ, శ్రీశైలం, తిరుపతి తదితర ప్రాంతాలకు బస్సులు నడుస్తాయని పేర్కొంది. ఇక పండగ అయిపోయిన అనంతరం తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్ నుంచి తిరుగు పయనమయ్యే వారి కోసం ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేస్తున్నట్లు సంస్థ వెల్లడించింది.
అయితే సంక్రాంతి ఆపరేషన్స్.. తమకు ఎంతో కీలకమని టీజీఎస్ఆర్టీసీకి తెలిపింది. అందుకోసం పూర్తిగా సన్నద్ధం కావాలని క్షేత్ర స్థాయి అధికారులకు ఇప్పటికే సూచించామని చెప్పింది. ఇక హైదరాబాద్‌లోని రద్దీ ప్రాంతాల్లో ప్రయాణికుల సౌకర్యార్థం పండల్స్, షామియానాలు, కుర్చీలు, పబ్లిక్ అడ్రస్ సిస్టం, తాగునీటి సదుపాయం, మొబైల్ టాయిలెట్లను సైతం ఏర్పాటు చేస్తున్నట్లు వివరించింది.
మరోవైపు రాష్ట్ర ప్రభుత్వ మహాలక్ష్మి పథకంలో భాగంగా సంక్రాంతికి నడిపే పల్లె వెలుగు, ఎక్స్ ప్రెస్, సిటీ ఆర్డినరి, మెట్రో ఎక్స్ ప్రెస్ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు రవాణా సదుపాయం అమల్లో ఉంటుందని గుర్తు చేసింది. తమ ప్రయాణ సమయంలో విధిగా జీరో టికెట్లు తీసుకోవాలని మహిళలకు సూచించింది. ప్రైవేట్ వాహనాల్లో ప్రమాదకర ప్రయాణం చేయొద్దంటూ ప్రజలకు టీజీఎస్ఆర్టీసీ హితవు పలికింది.సంక్రాంతి పండగ వేళ.. సొంతూళ్లకు వెళ్లే వారు టీజీఎస్ఆర్టీసీ ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సుల్లో సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని ప్రజలకు సూచించింది. ఇక ప్రత్యేక బస్సుల్లో ముందస్తు రిజర్వేషన్‌ను %ఓఓఞ.స్త్రంతీఓఎబం.ఱఅ% వెబ్ సైట్‌లో చేసుకోవాలని పేర్కొంది. ప్రత్యేక బస్సులకు సంబంధించిన పూర్తి సమాచారం కోసం ఆర్టీసీ కాల్ సెంటర్ నంబర్లు 040-69440000, 040-23450033 సంప్రదించాలని ప్రజలకు వివరించింది.

# నేతల ప్రయోజనం కోసమే జమిలి ఎన్నికలు



**అక్షరం ప్రతినిధి / సుల్తానాబాద్. డిసెంబర్ 31,(మహమ్మద్ యూసుఫ్ అలీ.)**

ఎన్నికల ఖర్చు ఆదా'కు జమిలి ఎన్నికలు చాలా అవసరమని సత్తా పార్టీ బలంగా నమ్ముతుంది. ప్రతి పక్ష పార్టీలు కలిసి రావాలని, దేశాన్ని కొత్త దిశ లో పయనింప చేసే ఈ జమిలి బిల్లు కు మద్దతివ్వలని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు మొదలు పెట్టింది. ఎన్నికల కోసం అయ్యే ఖర్చు ఆదా చేయడమే ద్యేయంగా జమిలి అవసరమని, అసెంబ్లీ ఎన్నికలకు, లోక్ సభ ఎన్నికలు ఒకే సారి జరిగితే భారీ గా ఖర్చు తగ్గి పాలన లో ముందుకు దూసుకు వెళ్తామని అధికార పార్టీ తన వాదన ను వినిపిస్తున్నా దీని వెనుక ఎన్నో ఇతర సమస్యలున్నాయి.జమిలి తో రాజకీయ నాయకులకు మాత్రమే లాభం జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ప్రజలకు రెండు సార్లు డబ్బులు పంచాల్సిన అవసరం ఉండధు. పైగా ప్రచార ఖర్చు కూడ తగ్గిపోతుంది! నేతలకు ఒకేసారి ఖర్చు చేసి ఐదేళ్ల పాటు ఇష్టానుసారం వ్యవహరించుకోవడానికే ఈ జమిలి ఎన్నిక బాగా పని చేస్తాయి. వాస్తవానికి జమిలి ఎన్నికల తో అంతాగా ఒరిగెధి ఏమి ఉండధు, ఏదైనా పార్టీ ఎన్నికలకు ముందు ఏదో ఒక విషయాన్ని తట్టి లేపి ఆ సెంటిమెంట్ పైన ఓట్లు వేయించుకునే ఆస్కారం ఎక్కువగా ఉంటుంది. ప్రస్తుత ప్రభుత్వ పాలన కు ప్రోగ్రెస్ కార్డ్ లా రాష్ట్రాల్లో జరుగుతున్న ఎన్నికలు రాజకీయ పార్టీ లకు కనువిప్పు కలిగిస్తూ వారిని సరైన దారి లోకి వచ్చేలా ఎన్నికల ఫలితాలు పని చేస్తుంటాయి, జమిలి ఎన్నికల ద్వారా 5 సంవత్సరాల వరకు నాయకులను అడిగే వారే ఉండరు,మన దేశ రాజకీయ పరిస్తితులను క్షుణ్ణన్నగా పరిశీలిస్తే జమిలీ మనకు సరైంధి కాధు. ప్రభుత్వం అంటున్నట్లు గా ఎన్నికల ఖర్చు ఆదా చేయడమే ముఖ్య ఉద్దేశ్యం అయితే దేశాన్నిలూటీ చేసి ఇతర దేశాల్లో నివాసముంటున్న పెద్ద పెద్ద కంపనీ ఒనర్ల ను దేశానికి రప్పించి వారు దోచుకున్న డబ్బులు రాబట్టల్సింది.ఇంత వరకు బ్యాంకులను దోచుకుని పారి పోయిన వారెవ్వరి నుంచి కూడ ప్రభుత్వం రికవరీ చేయలేక పోయింది.కేవలం మన దేశం లోనే రాజకీయ నాయకులు తమ రాజకీయ బలం తగ్గకుండా ఉండేందుకు తమకు అనుకూలంగా చట్టల్లు చేసే ప్రయత్నాలు చేస్తుంటారు. అమెరికా లాంటి దేశం లో ప్రతి నాలుగు సంవత్సరాల తర్వాత అద్యక్ష ఎన్నికలు జరుగుతుంటాయి, ఎన్నికలు ద్వారా ఖర్చు పెరుగుతుందని అద్యక్ష పదవి కాలాన్ని వారు పొడిగించుకోలేదు. శతాబ్దాల నుంచి అలాగే కొనసాగిస్తూ ఉన్నారు! మన దగ్గర ప్రధానికి అవకాశం ఐదేళ్లు, ముఖ్యమంత్రికి అవకాశం ఐదేళ్లు.అన్ని ప్రజాస్వామ్య బద్ధ పదవులకూ ఐదేళ్ల కాలాన్ని ఇచ్చింది భారతరాజ్యాంగం. అమెరికాలో మరీ నాలుగేళ్లే అవకాశం. ఐదేళ్లతో పోలిస్తే నాలుగేళ్లు ఒక ఏడాది ముందుగానే గడిచిపోతాయి. సర్దుకోవడానికి ఏడాది పడుతుంది, చివరి ఏడాది ఎన్నికల ఏడాది. మధ్యలో మిగిలింది రెండేళ్ల సమయమే.. అయితే ఏ అమెరికన్ ప్రెసిడెంట్ కూడా నాలుగేళ్లు మరీ తక్కువ కాలం, దాన్ని ఐదేళ్లు చేయాలనో, ఆరేళ్లు చేయాలనో వాదించలేదు! అలా తమ పదవీ కాలాన్ని పెంచుకునే ప్రయత్నాలనూ చేయలేదు! ఎన్నికల ఖర్చు గురించి తెగ బాధపడిపోతూ ఇప్పుడు భారత ప్రభుత్వం ఒక దేశం ఒక ఎన్నికలు అంటూ వాదిస్తూ ఉంది.

భిన్నత్వం! భిన్నత్వంలో ఏకత్వమే భారత ప్రజాస్వామ్యానికి ఊపిరి పోస్తూ వచ్చింది.ఈ ప్రజాస్వామ్య వ్యవస్థలో మార్పులకు మన సమాజం సిద్దంగా లేధు. జమిలీ ఎన్నికలు మన లాంటి దేశాలకు సరైంది కాదు. ఒక్క సారి ఎన్నికలు జరిగితే 5 సంవత్సరాల వరకు ప్రశ్నించే వారే లేకుండా పోవడం, సాఫీగా సాగుతున్న వ్యవస్థ లో అలజడి రేపడం లాంటిధే .. ఇప్పుడైతే ఈ బిల్లు ను జాయింట్ పార్లీమెంటరీ కమిటీ కు అంధ చేశారు. పైగా ప్రతిపక్ష పార్టీలు వ్యతిరేకిస్తున్నాయి.రాబోయే సమయం లో ఈ జమిలి ఎన్నికల అంశం ఎలాంటి మలుపులు తిరుగుతుందో వేచి చూడాల్సిందే.

## స్ఫూర్తి మానసిక వికలాంగులకు గాయత్రి విద్యార్థులు బియ్యం వితరణ



**పెద్దపల్లి టౌన్ డిసెంబర్ 31 అక్షరం న్యూస్**

ఆంగ్లనూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని గాయత్రీ విద్యానికేతన్ లోని తొమ్మిదవ తరగతి విద్యార్థులు సమాజానికి తమ వంతుగా కొంచెం మంచి చేయాలని ఉద్దేశంతో డబ్బులు సమకూర్చుకొని పెద్దపల్లి లోని స్ఫూర్తి మానసిక దివ్యాంగుల కేంద్రంలో బియ్యం మరియు నిత్యావసర వస్తువులు సమకూర్చడం జరిగింది 9వ తరగతి లోనే వారికి ఇంత మంచి ఆలోచన రావడం ఆ ఆలోచన కార్యరూప%శీ% దాల్చడం విందు వినోదాలకు ప్రాధాన్యం ఇవ్వకుండా సమాజానికి తమ వంతుగా మంచి చేయాలని సంకల్పించడం అభినందనీయమని చైర్మన్ శ్రీనివాస్ విద్యార్థులను అభినందించడం జరిగింది ఈ కార్యక్రమంలో గాయత్రి విద్యానికేతన్ చైర్మన్ శ్రీనివాస్ సార్ కరెస్పాండెంట్ రజనీ దేవి తెలుగు టీచర్ సృజన మరియు పిఈటి స్రవంతి పాల్గొనడం జరిగింది

## ప్రభుత్వ ప్రధానోపాధ్యాన్ని విధులు నుంచి తొలగించాలి

### - డిఈఓ కార్యాలయంలో ఏబీవీపీ నేతల ఫిర్యాదు



**పెద్దపల్లి టౌన్ డిసెంబర్ 31 అక్షరం న్యూస్**

విద్యార్థినిల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన ప్రధానోపాధ్యాయుడు రవీందర్ రెడ్డిని విధుల నుంచి తొలగించాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నాయకులు జిల్లా విద్యాధికారి కార్యాలయంలో మంగళవారం ఫిర్యాదు చేశారు ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా కన్వీనర్ బండి రాజ శేఖర్ మాట్లాడుతూ పాలకుర్తి మండలంలోని కొత్తపల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న రవీందర్ రెడ్డి విద్యార్థినీల పట్ల జరిపిన చర్యలను ఖండిస్తున్నట్లు తెలిపారు విద్యార్థులకు చదువు చెప్పాల్సిన ఉపాధ్యాయులే ఇలా ప్రవర్తించడం సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తం చేశారు ఇలాంటి ఘటనలు పూనరరవృత్తం కాకుండా చూడాలని డిమాండ్ చేశారు ఫిర్యాదు చేసిన వారిలో ఎస్ఎఫ్డి రాష్ట్ర కో కన్వీనర్ మారం సందీప్ నాయకులు విష్ణు అరవింద్ తదితరులు ఉన్నారు

## ఏపీవోల సంఘం జిల్లా కమిటీ ఎన్నిక

### - అధ్యక్షుడిగా ఎన్నికైన భీమదేవరపల్లి మండల ఏపీవో



**హనుమకొండ/భీమదేవరపల్లి/డిసెంబర్ 31(అక్షరం న్యూస్):**

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అదనపు కార్యక్రమ అధికారుల సంఘం (ఏపీవో) హనుమకొండ జిల్లా నూతన కమిటీ ఎన్నిక హనుమకొండ జిల్లా డిఆర్డిఏ కార్యాలయంలో మంగళవారం జరిగింది. ఏపీవో ల సంఘం హనుమకొండ జిల్లా అధ్యక్షుడిగా భీమదేవరపల్లి మండలంలో పనిచేస్తున్న ఏపీవో పెరుమాండ్ల కుమారస్వామి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వర్కింగ్ ప్రెసిడెంట్ నక్క కుమారస్వామి, ఉపాధ్యక్షులు కీర్తి అనిత, ప్రధాన కార్యదర్శి నలుమాసుల రమేష్, కోశాధికారి మార్క సంపత్, సహాయ కార్యదర్శి కలకోట్ల విజయలక్ష్మి, ఇసి మెంబర్స్ మార్త ఇందిర, కె. విజయ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఏపీవోల సమస్యలపై కలిసి కట్టుగా పోరాడాలని తీర్మానం చేసారు. జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన కుమారస్వామిని మండలంలోని పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు అభినందించారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ చాంద్ పాషా

**శేరిలింగంపల్లి డిసెంబర్ 31 అక్షరం ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ చాంద్ పాషా. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2025 సంవత్సరం అందరికీ శుభం జరగాలని, ప్రతి ఒక్కరూ వారి వారి వ్యాపారాలలో అభివృద్ధి చెందాలని, విద్యార్థిని, విద్యార్థులు మంచి విజయాలు సాధించి రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని, యువత సన్మార్గంలో నడవాలని షేక్ చాంద్ పాషా ఒక ప్రకటనలో తెలిపారు.



## గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి



**హనుమకొండ/భీమదేవరపల్లి/డిసెంబర్ 31(అక్షరం న్యూస్):**

గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో సోమవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. మండలంలోని వంగర గ్రామానికి చెందిన మామిడాల శ్రావణ్ కుమార్(44) మతిస్థిమితం సరిగా లేకపోవడంతో గత కొంత కాలంగా ముల్కనూర్ బస్టాండ్ పరిసరాల్లో ఉంటున్నాడు. సోమవారం రాత్రి కొత్తకొండ వైపు వెళ్తుండగా ముత్తారం గ్రామపంచాయతీ పరిధిలోని హవల్దార్ పల్లి వద్ద ప్రమాదానికి గురయ్యాడు. 108లో వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతుడి భార్య మామిడాల రజిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ముల్కనూర్ ఎస్సై సాయిబాబు తెలిపారు.

## ఆర్జి- 3 జిఎం కి కృతజ్ఞతలు తెలిపిన నాగపెల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) డిసెంబర్ 31 అక్షరం న్యూస్:**

రామగిరి మండలంలోని నాగేపల్లి గ్రామంలో గత కొంతకాలంగా ఐమాక్స్ లైట్స్ పనిచేయడం లేదని చీకటిలో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారని ఆర్జీ -3 జిఎం ఎన్ సుధాకర్ రావు కి నాగేపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ తీగల సమ్మయ్య, ఎరుకల ఓదెలు, ఎండి చాంద్ తెలియజేయక వెంటనే స్పందించిన జిఎం నాగేపల్లి గ్రామానికి 20 విద్యుత్ లైట్లు మరియు ఎస్కార్ట్ వెహికల్ ని సమకూర్చి మరమ్మత్తులు చేపించినందుకు జిఎం కి, ఎస్ ఓ టు జిఎం గుంజపడుగు రఘుపతికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నాగపెల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు తీగల సదయ్య, ,మాజీ ఉపసర్పంచ్ వేగలపు శ్రీనివాస్, , వేగొలపు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి సెంటర్‌కు స్థల సేకరణ



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) డిసెంబర్ 31 అక్షరం న్యూస్:**

రామగిరి మండలం సుందిళ్ల గ్రామంలో అంగన్వాడి సెంటర్-1 కు మంగళవారం స్థల సేకరణకు సర్వే నిర్వహించారు. మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశాలతో తహసిల్దార్ బొర్కారి రామచంద్రరావు ఆధ్వర్యంలో మండల సర్వేయర్ నాగండ్ల రాధిక గ్రామపంచాయతీ ఆవరణలో స్థలమును కొలతలు తీసుకోవడం జరిగింది. మంథని ఐసీడీఎస్ సీడీపీఓ పుష్పలత ప్రతిపాదనలతో ఈ సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ పల్లె అనిత, గ్రామ స్పెషల్ ఆఫీసర్ మబ్బు. వాసవి,పంచాయతీ సెక్రటరీ భూసారం రమేష్, అంగన్వాడీ టీచర్ జి.పద్మ పాల్గొన్నారు.

## చిన్నారి పుట్టినరోజు... పలకలు అందజేత



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) డిసెంబర్ 31 అక్షరం న్యూస్:**

రామగిరి మండలం సుందిళ్ల గ్రామంలో అంగన్వాడీ సెంటర్ లో మంగళవారం చిప్ప అశ్విత అనే విద్యార్థిని పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ చిన్నారి తల్లిదండ్రులు చిప్ప మౌనిక- కుమార స్వామి తమ వంతుగా పాఠశాలకు 25 పలకలను అందించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ పల్లె అనిత, గ్రామ స్పెషల్ ఆఫీసర్ మబ్బు. వాసవి, పంచాయతీ సెక్రటరీ భూసారం రమేష్, అంగన్వాడీ టీచర్ జి.పద్మ పాల్గొన్నారు.

# మానవ అక్రమ రవాణా దారుల పట్ల అప్రమత్తంగా ఉండాలి..

## పోలీస్ యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ బాధ్యులు నరసింహారావు




ఖమ్మం/ వైరా డిసెంబర్ 31 (అక్షరంన్యూస్)

మానవ అక్రమ రవాణా గురించి పూర్తి స్థాయి అవగాహన కలిగి ఉండి కలిసికట్టుగా పనిచేస్తే అక్రమ రవాణాన్ని కట్టడి చేయడం సాధ్యమేనని పోలీస్ మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం బాధ్యులు పిలుపునిచ్చారు. స్కోప్ ఆర్డి మై చాయిసేస్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో పాలడుగు లో గల స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ మానవ అక్రమ రవాణా అనేది నానాటికి పెరిగిపోతుందని , నివారించడానికి అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు పోలీసు వ్యవస్థ అక్రమ రవాణాన్ని నిర్మూలించడానికి ఆ నిరంతరం కృషి చేస్తు దని తెలిపారు. బాల బాలికలు చదువు మీద దృష్టి పెట్టాలని ఇతర వ్యాపకాలు చెడు అలవాట్లు దూరంగా ఉండాలని సెల్ ఫోన్ ని కేవలం మంచి పరిజ్ఞానం తెలుసుకోవడానికి మాత్రమే వనియోగించాలని హేతువు పలికారు ఫేస్బుక్ ఇన్స్టాగ్రామ్ వాట్సాప్ యూట్యూబ్ తదితర సామాజిక మాధ్యమాలను వీలైనంత తక్కువగా వినియోగిస్తూ పుస్తక పఠనంపై ఆసక్తి పెంచుకోవాలని మంచి పరిజ్ఞానాన్ని అందించేవి పుస్తకాలు మాత్రమేనని తెలిపారు. పోలీస్ మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం బాధ్యులు నరసింహారావు మాట్లాడుతూ అక్రమ రవాణా నిర్మూలించడానికి పోలీసు వ్యవస్థలో ప్రత్యేక విభాగం ఏర్పాటు చేసి క్షేత్రస్థాయిలో విస్తృత అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. అక్రమ రవాణా అనేది ఏ రూపంలోనైనా ఎవరైనా చేయడానికి ఆస్కారం ఉందని తెలిపారు. అక్రమ రవాణా ద్వారా కోట్ల రూపాయల వ్యాపారం జరుగుతుందని, అక్రమ రవాణా చేసిన తర్వాత వారిని బలవంతంగా వ్యభిచార వృత్తిలోకి నెట్టడం , బలవంతపు వెట్టిచాకిరి వ్యవస్థ, అవయవాలను అమ్మడం మరియు మత్తు




పదార్థాలు అలవాటు చేసి వాటి రవాణాకి వినియోగించడం లాంటి హీనమైన చర్యలు చేస్తున్నారని అటువంటి వాటన్నిటికీ కూడా అప్రమత్తంగా ఉంటూ అనుమానం వస్తే వెంటనే డైల్ 100 లేదా 1098 లకు తెలిపి సహాయం పొందవచ్చు అన్నారు. స్కోప్ ఆర్డి కోఆర్డినేటర్ కే సుజాత మాట్లాడుతూ బాలలు తమకున్న హక్కుల వినియోగించుకుని సమాజానికి మంచి పౌరులుగా ఉపయోగపడే విధంగా తయారు కావాలని కోరారు బాల్య వివాహ హాలు బాల కార్మిక వ్యవస్థ బాలలపై లైంగిక దాడి మరియు బాలల అక్రమ రవాణా అనేవి బాలలపట్ల మహమ్మారిలా తయారయ్యాయని వీటన్నిటిని రూపుమాపి బాలల యొక్క భవిష్యత్తుని బంగారమయం చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో స్కోప్ ఆర్డి కోఆర్డినేటర్ కే సుజాత జిల్లా న్యాయ సేవ అధికార పారా లీగల్ వాలంటీర్ మాధవి లత, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇమ్మనియెల్ , ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమణ పొందిన అధికారికి ఆత్మీయ సన్మానం



రామగిరి (పెద్దపల్లి జిల్లా) డిసెంబర్ 31 అక్షరం న్యూస్:

మంగళవారం జి.ఎం. కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమంలో భాగంగా ఉద్యోగ విరమణ పొందిన సివిల్ విభాగం డివైఎస్ఇ ఎన్.రామకృష్ణ ను రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు, తోపాటు అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్.రామకృష్ణ సింగరేణి సంస్థలో సుమారు 41 సంవత్సరాల పాటు వివిధ హోదాలలో, విధేయతతో, అంకిత భావంతో అందించిన సేవలు అందరికీ ఆదర్శమన్నారు. ఉద్యోగ విరమణ అనంతరం వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటుజిఎం జి.రఘుపతి, ఫైనాన్స్ఎజిఎం పి.శ్రీనివాసులు, ప్రాజెక్ట్ ఆఫీసర్ జె.రాజశేఖర్, అధికారులు కె.చంద్ర శేఖర్, రాజారెడ్డి, జనార్ధన రెడ్డి, బి.సుదర్శనం, కె.ఐలయ్య, ఇ.నాగేశ్వరరావు, ఉదయ్ భాస్కర్, ఉదయ్ హరిజన్, ఆర్.రాజేశ్వరి తోపాటు ఇతర విభాగాల అధిపతులు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# మాజీ ఎంపీపీని కుటుంబాన్ని పరామర్శించిన నాయకులు



రామగిరి (పెద్దపెల్లి జిల్లా) డిసెంబర్ 31 అక్షరం న్యూస్:

కమాన్ పూర్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీపీ కోలేటి మారుతి, వ్యాపారస్తులు కోలేటి అంజన్న,కోలేటి వేణు తల్లి కోలేటి సుశీల ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని మంగళవారం పలువురు నాయకులు పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. సుశీలమ్మ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించి అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు .ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు కోలేటి రమేష్ సీనియర్ పాత్రికేయులు జబ్బర్ ఖాన్,పీవీరావు, నాయకులు సందవేన కుమార్,తన్నీరు ప్రదీప్, కోలేటి సురేష్, విద్యుత్ లైన్ మెన్ కలవేన సదానందం పాల్గొన్నారు.

# పురస్కార గ్రహీతను అభినందించిన ప్రిన్సిపాల్



రామగిరి (పెద్దపెల్లి జిల్లా) డిసెంబర్ 31 అక్షరం న్యూస్:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విజయవాడ లోఈ నెల 28న జరిగిన 6 వ ప్రపంచ తెలుగు రచయితల మహాసభలలో ప్రముఖుల చేతుల మీదిగా పురస్కారం అందుకున్న జేఎన్టీయూహెచ్ మంథని ఇంజనీర్ కాలేజి లో సెక్యూరిటీ గార్డ్ గా విధులు నిర్వర్తిస్తున్న బియ్యన తిరుపతి కవి గాయకున్ని ప్రిన్సిపాల్ చెరుకు శ్రీధర్ రెడ్డి అభినం దించారు. మంగళవారం ప్రిన్సిపాల్ తన ఛాంబర్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో తిరుపతి కి శాలువ కప్పి ఘనంగా సన్మానం చేశారు. ప్రపంచ తెలుగు రచయితల మహాసభలకు ఆహ్వానం రావటం గొప్పవిషయమని బియ్యన తిరుపతి ని కవి గాయకుడుగా రానున్న కాలం లో మరిన్ని ఇలాంటి పురస్కరాలు అందుకోవాలని ఆకాంక్షించారు . ఈ కార్యక్రమంలో పిజికల్ డైరెక్టర్ పింగిలి క్రిష్ణరెడ్డి, సుమన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారుద.

# సిపిఐ(ఎం) పార్టీ సానుభూతిపరులు పూర్ణకంటి దేవయ్య మృతి..

## నివాళులు అర్పించిన పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు.



ఖమ్మం/ వైరా డిసెంబర్ 31 (అక్షరంన్యూస్)

వైరా మున్సిపాలిటీ పరిధిలోని గండగలపాడు గ్రామంలో సిపిఐ(ఎం) పార్టీ సానుభూతిపరులు పూర్ణకంటి దేవయ్య (92) వయోభారంతో మరణించారు. మృతునికి ఒక కుమారుడు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. మంగళవారం సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాచర్ల భారతి, భూక్యా వీరభద్రం, బొంతు రాంబాబు, మాడినేని రమేష్, జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, వైరా డివిజన్ కమిటీ సభ్యురాలు మద్ధా మణి, వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు పూర్ణకంటి దేవయ్య భౌతికకాయాన్ని సందర్శించి పార్టీ జండాను కప్పి, పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వీరితోపాటు సీనియర్ నాయకులు మల్లెంపాటి రామారావు, వాసిరెడ్డి విద్యాసాగర్ రావు, మల్లెంపాటి వీరభద్రరావు, మల్లెంపాటి ప్రసాదరావు, పట్టణ కమిటీ సభ్యులు గుడిమెట్ల రజిత, గుడిమెట్ల మోహన్ రావు, కొంగర సుధాకర్, గుమ్మా నరసింహారావు, నాయకులు ఇమ్మడి సుధీర్, దేవబత్తిని నరసింహారావు, పాపగంటి రాంబాబు, కిన్నెర మోతీ, పల్లెబోయిన కృష్ణ, బొడ్డు కృష్ణ తదితరులు నివాళులు అర్పించారు.

# ఆరు గ్యారంటీలు అమలు కై 2025లో ఉధృతంగా ప్రజా పోరాటాలు..

## - సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్




ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 31 (అక్షరంన్యూస్)

ఖానాపురం హవేలి: రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరుగ్యారంటీలు అమలు చేయకపోతే 2025 సంవత్సరం అంతా ప్రజలను సమీకరించి ఉధృతంగా ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మంగళవారం వడ్డేపల్లి నరేంద్ర అధ్యక్షతన జరిగిన ఖానాపురం హవేలీ మండల కమిటీ సమావేశంలో శ్రీకాంత్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ప్రజలకు ఆరు గ్యారెంటీల పేరుతో అనేక వాగ్దానాలు చేసి ఏ ఒక్కటి పూర్తిస్థాయిలో అమలు చేయడం లేదని మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం తప్ప మిగతావన్నీ పాక్షికంగా అమలు జరిపి మేం మొదటి సంవత్సరంలోనే అన్ని హామీలు అమలు చేశామని గొప్పలు చెప్పడం కోసం సభలు జరపడం సిగ్గుచేటని ఆయన ఎద్దేవా చేశారు. ప్రధానంగా ఖమ్మం నగరంలో అనేక సమస్యలు పేరుకుపోయి ఉన్నాయని నగర పాలన నత్తనడకన సాగుతోందని శ్రీకాంత్ ఆరోపించారు. ఖమ్మం నగరంలో వేలాదిమంది ఇళ్ల స్థలాలు లేక సొంత ఇల్లు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్నప్పటికీ సర్వేల పేరుతో కాలయాపన చేస్తున్నారే తప్ప పథకాల అమలు కావడం లేదని ప్రభుత్వం వెంటనే స్పందించి అర్హులను గుర్తించి వారికి వెంటనే ఇళ్ల స్థలాలు ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ మాట్లాడుతూ ఖమ్మం నగరంలో ప్రభుత్వ స్థలాలు కబ్జాకు గురవుతుంటే అధికారులు చూచి చూడనట్లు వ్యవహరించడం సరైన కాదని ప్రభుత్వ స్థలాలను కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని, కబ్జాదారులపై చర్యలు తీసుకొని ప్రభుత్వ స్థలాలను కాపాడకపోతే భవిష్యత్తులో ప్రజలను సమీకరించి పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి దొంగల తిరుపతిరావు మాట్లాడుతూ ఖానాపురం హవేలీ పరిధిలో ఉన్న అన్ని డివిజన్లలో పారిశుద్ధ్య కార్మికులు సరిపోయినంతమంది లేకపోవడం వల్ల పారిశుద్ధ్యం పడకే సిందని వెంటనే అన్ని డివిజన్లలో పారిశుద్ధ్య కార్మికుల సంఖ్యను పెంచి ఎప్పటికప్పుడు డ్రైనేజీలు, రోడ్లు శుభ్రపరిచి ప్రజలను అనారోగ్య సమస్యల నుండి కాపాడాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు పిన్నింటి రమ్య, డివిజన్ కమిటీ సభ్యులు పోతురాజు వెంకటి, కత్తుల అమరావతి, గాలి వెంకటాద్రి మరియు మండల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# జనవరి 4న నెల నెలా ఉచిత మెడికల్ క్యాంపు...

ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 31 (అక్షరంన్యూస్)

మాజీ ఎమ్మెల్యే బోడేపూడి వెంకటేశ్వరరావు విజ్ఞాన కేంద్రం (బివికె) భారత కమ్యూనిస్ట్ పార్టీ మార్క్సిస్టు ఖమ్మం (సీపీఎం) టూ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో జనవరి ఫస్ట్ మొదటి శనివారం 4న ఖమ్మం మంచికంటి హాల్ లో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు , ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని నిర్వాహకులు వై.విక్రమ్, వై.శ్రీనివాసరావు ఒక ప్రకటనలో కోరారు. గత ఎనిమిది సంవత్సరాలుగా ప్రతి నెలా ఫస్ట్ శనివారం క్రమం తప్పకుండా మెడికల్ క్యాంపు జరుగుతుంది అని తెలిపారు. మెడికల్ క్యాంపు లో ప్రముఖ డాక్టర్లు పర్యవేక్షణలో బిపి, షుగర్ , మూర్ఛ వ్యాధి,పక్షవాతం, తదితర అనారోగ్య సమస్యలకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ జరుగుతుంది అని తెలిపారు. ప్రతి నెలా ఒక ప్రత్యేకమైన విభాగం వైద్యులను పిలిచి ఉచితంగా పరిక్షలు నిర్వహించి మందులు కూడా ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు, ఈ నెల ప్రముఖ అనిల్స్ ఫిజియోథెరపీ %ఽ% రిహాబిలిటేషన్ సెంటర్ డాక్టర్ అనిల్ కుమార్, అలాగే ప్రముఖ డెంటల్ సర్జన్ డాక్టర్ కె రేష్మా దుర్గా కూడా హాజరు అవుతారు అని, వీరు సేవలను ఉపయోగించుకోవచ్చు అని తెలిపారు. వైద్య పరీక్షలు ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 11 గంటలకు వరుకు మెడికల్ క్యాంపు జరుగుతుంది అని, ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## శరవేగంగా ధ్యాన మండపం నిర్మాణ పనులు



**హనుమకొండ/భీమదేవరపల్లి/డిసెంబర్ 31(అక్షరం న్యూస్):**
హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి ఆలయ ప్రాంగణంలో ధ్యాన మండప నిర్మాణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. జనవరి 10న స్వామివారి కళ్యాణంతో వీరన్న బ్రహ్మోత్సవాలు మొదలుకానున్నాయి. స్థానిక ఎమ్మెల్యే, మంత్రి పొన్నం ప్రభాకర్ తండ్రి సత్తయ్య జ్ఞాపకార్థం రూ.35 లక్షల వ్యయంతో ఈ నిర్మాణాన్ని చేపట్టారు. ఈ యేడు స్వామి వారి కళ్యాణ మహోత్సవం ధ్యాన మండపంలో నిర్వహించేందుకు ఆలయ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సందర్భంగా దేవదాయ శాఖ వరంగల్ జోన్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు, ఆలయ ఈవో కిషన్ రావు నిర్మాణ పనులను మంగళవారం పరిశీలించారు. ఇందులో ఆలయ ముఖ్య అర్చకులు మొగిలిపాలెం రాంబాబు, స్థానిక కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## కొత్త ఉత్సాహం కొనసాగాలి...

### తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 31( అక్షరంన్యూస్)**



ఖమ్మం : కొత్త ఏడాది... కొత్త ఆశలు.... కొత్త కోరికలు.... కొత్త లక్ష్యాలు.... కొత్త ఆశయాలు.... కొత్త నిర్ణయాలు.... కొత్త ఉత్సాహంతో కలకాలం ఉండాలని కోరుకుంటున్నట్లు తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు 2025 నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఇంటింటా ఆనందాలు.... ప్రతీ కుటుంబంలో అభివృద్ధి కాంతులు వెల్లివిరియాలని ఆకాంక్షించారు.

## రాష్ట్ర ప్రజలకు నూతన సంవ్సతర శుభాకాంక్షులు... మాజీ ఎంపి నామ



**ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 31 (అక్షరంన్యూస్)**
రాష్ట్ర ప్రజలకు బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు మంగళవారం ఒక ప్రకటనలో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని, కొత్త సంవత్సరంలో నూతన ఆలోచనలతో రాష్ట్ర ప్రజలు తమ లక్ష్యాలను సాధించుకోవాలని నామ నాగేశ్వరరావు ఆకాంక్షించారు. నూతన సంవత్సరంలో మంచి ఫలితాలు సాధించే విధంగా ప్రతి ఒక్కరూ నూతన ప్రణాళికలు రూపొందించుకుని విజయమార్గంలో పయనించాలని ఆయన పేర్కొన్నారు. 2025 సంవత్సరం తెలంగాణ ప్రజలందరికి శుభాలు, సంతోషాలు నింపే సంవత్సరం కావాలని నామ ఆకాంక్షించారు.

# సాయివర్ధన్ ఆత్మహత్యపై సమగ్ర దర్యాప్తు చేయాలి.. పీ డి ఎస్ యు



### పి డి ఎస్ యు ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ కి వినతి..

**ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 31( అక్షరంన్యూస్)**
గురుకుల విద్యాలయాల్లో గత కొంతకాలంగా ఆత్మహత్యల పరంపర కొనసాగుతూ ఉండటం వల్ల గురుకులాలపై అపోహలకు తావిస్తోందని తక్షణమే విద్యార్థుల ఆత్మహత్యలను అరికట్టాలని ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థుల ఐక్యత పి డి ఎస్ యు ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు టి లక్ష్మణ్ వి వెంకటేష్ లు ప్రభుత్వన్ని డిమాండ్ చేశారు. స్థానిక ఖమ్మం కలెక్టర్ కార్యాలయంలో పి డి ఎస్ యు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కిష్టాపురం ఎస్సీ గురుకులంలోఇంటర్ విద్యార్థి సాయివర్ధన్ ఆత్మహత్యపై నిష్పక్షపాతంగా దర్యాప్తు చేయాలని కోరుతూ జిల్లా అడిషనల్ కలెక్టర్ పిన్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. తక్షణమే కిష్టాపురం సాంఘిక సంక్షేమ గురుకులంలో కలెక్టర్ విజిట్ చేయవలసిందిగా వారు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాంఘిక సంక్షేమ గురుకులంలో ఇంటర్ చదువుతున్న సాయివర్ధన్ నిన్న ఇంటి నుంచి కళాశాలకు వచ్చిన ఆత్మహత్యకు పాల్పడడం పై అనేక అనుమానాలకు తావిస్తుందన్నారు. అధికారులు విద్యార్థి పై చెప్పున్నటువంటి ఆరోపణలు ఒకవైపు ఉంటే తల్లిదండ్రులు మరోవాదన చేస్తున్నారు. ఈ మధ్యకాలంలో గురుకులాలలో విద్యార్థుల ఆత్మహత్య ఘటనలు అనేకం జరుగుతున్న తరుణంలో ఇలాంటి సంఘటనలు జరగడం శోచనీయం. తక్షణమే ఖమ్మం జిల్లా కలెక్టర్ సాయివర్ధన్ మృతి పై సమగ్రమైన విచారణ చేసి ఆ గురుకుల లో చదివే విద్యార్థులకు భరోసా కల్పించాలన్నారు. జిల్లా లో ఉన్న గురుకులను జిల్లా అధికారులు పరివేక్షణ లేకపోవడం వలనే నేడు గురుకుల లో ఫుడ్ పాయిజాన్, విద్యార్థులను ఎలుకలు కరవడం వంటి అనేక ఘటనలు జరుగుతున్నాయి అన్నారు. కావున తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కలెక్టర్ స్పందించి సాయి వర్ధన్ కుటుంబానికి న్యాయం చేసేటువంటి విధంగా చర్యలు చేపట్టాలని అలాగే గురుకుల పై జిల్లా అధికారులు పరివేక్షణ చేసేలా చెర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమం ల్ పిడిఎసు యూ జిల్లా నాయకులు శ్రీనివాస్, ప్రసాద్, అశోక్, అనిల్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కడియం చొరవతో నిలిచిన కాలువ పనులకు మోక్షం

### జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు





జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)డిసెంబరు 31: దేవాదుల ద్వారా సాగునీటి కోసం కోటి ఆశలతో ఎదురుచూస్తున్న రైతుల చిరకాల ఆకాంక్ష నేరవేర్చడానికి స్టేషనఘన్పూర్ నియోజకవర్గంలోని ప్రతి ఎకరానికి సాగు నీరు అందించడమే ప్రభుత్వ ల క్ష్యమని, అందుకు అనుగుణంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి చర్యలు తీసుకుంటున్నారని జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారు జోడు రాంబాబు అన్నారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదేశాల మేరకు బొమ్మకూరు రిజర్వాయర్ నుండి మేకలగట్టు గ్రామ శివారులోని 87, 232, 234 సర్వే నెంబర్లలో ఉన్న 26 మంది రైతులకు సంబంధించిన సుమారు 6 ఎకరాల వ్యవసాయ భూముల నుండి వెళ్లే 1.5 కీలో మీటర్ల పొడవున పది సంవత్సరాల నుండి నిలిచి పోయిన గ్రావిటీ కెనాల్ పనులకు ఎమెల్యే కడియం శ్రీహరి తీసుకున్న ప్రత్యేక చొరవతో మోక్షం కలుగనుంది. కడియం శ్రీహరి ఆదేశాల మేరకు జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారు జో డు రాంబాబుతో పాటు కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి తదితరులు మంగళవారం కాలువ నిర్మాణంతో భూములు కోల్పోతున్న రైతులను కలిసి మాట్లాడారు. అనంతరం వారు మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతీ ఎకరాకు సాగు నీరు అందించడమే లక్ష్యంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి అంకిత భావంతో కృషి చేస్తున్నారని, కాలువ నిర్మాణ పనులు పూర్తయితే మండలంలోని మేకలగట్టు, ఆంధ్రతండా, పొట్టిగుబ్బడి తండా, మంగలిబండ తండా, కొత్తగూడెం, జాల్ తండా, జాపరగూడెం గ్రామాలలో ఆరు వేల ఎకరాలకు సాగు నీరు అందుతుందని అన్నారు. కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుభాషిణి, జనగామ ఆర్డీవో గోపిరామ్, తహసీల్దార్ మోహిన్ ముఖ్తబ. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్, మేకల నరేందర్, లోనే శ్రావణ్ కుమార్, బాల్ రెడ్డి, ప్రకాష్ రెడ్డి, నామాల బుచ్చయ్య, బానోతు బిక్షపతి నాయక్, ఉడుత గో పాల్, కావటి భాస్కర్, లక్ష్మారెడ్డి, గడ్డమీది కిరణ్, కొలిపాక మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# నారాయణ స్కూల్ విద్యార్థులకు నాసా కిట్టు పంపిణి...






**ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 31 (అక్షరంన్యూస్)**
ఖమ్మం : నారాయణ ఇంగ్లీష్ మిడియం స్కూల్ జిమ్మబండ బ్రాంచిలో విద్యార్థులను ప్రోత్సహించడానికి మరియు వారిలో ఉన్న ప్రతిభను , సృజనాత్మకతను వెలికి తీయడానికి నాసా కాంటెస్ట్ లో పాల్గొన్న విద్యార్థులకు "నాసాకిట్లు" పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నాసా డిస్ట్రిక్ట్ కన్వీనర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ అఫ్ ఫిజిక్స్ డా? నర్సింగు శ్రీనివాసరావు పాల్గొని ఏజీఎం రాంకీ తో కలిసి పిల్లలకు కిట్లు పంపిణి చేశారు . ఈ నా సా కాంటెస్ట్ అంతరిక్షంలో ఎలా జీవించాలి అనే అంశంపై ఈ సంవత్సరం టీమ్ తో వినుత్న ప్రాజెక్టుపై పనిచేయడానికి విదార్థులను ప్రోత్సహిస్తుందని అన్నారు . నారాయణ విద్యా సంస్థలో నిరంతరంగా ఈ నాసా కాంటెస్ట్ కొనసాగుతూ విజయాలను చవిచూస్తుందని అన్నారు . ఈ సంవత్సరం కూడా విజయం చేకూరాలని నర్సింగు శ్రీనివాసరావు ప్రాజెక్టు వివరాలను తెలుసుకొని విద్యార్థులను అభినందించారు . ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రేఖ , ఏ ఓ నర్సింహరావు , నాసా ఇంచార్జ్ అపర్ణ మరియు విద్యార్థులు పాల్గోన్నారు .

## వైరా నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు...

### వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్




**ఖమ్మం/వైరా డిసెంబర్ 31 (అక్షరంన్యూస్)**
2025 నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని వైరా నియోజకవర్గ ప్రజలందరికీ వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ గ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2025 లో ప్రజలందరూ ఆర్థిక అభివృద్ధిని సాధించి సుఖ,సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.వైరా నియోజకవర్గం అభివృద్ధికి 2025 చెరగని ముద్రగా చరిత్రలో నిలవాలని అన్నారు.నియోజకవర్గంలో అభివృద్ధితోపాటు పేదలందరికీ సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యంగా 2025లో ముందుకు సాగుతామని తెలిపారు.2025 లో ప్రతి ఒక్కరూ ఆనందంగా జీవించాలని,కోరుకున్నారు.

## ఇందిరమ్మ ఇళ్లు యాప్ సర్వే లో పేర్లు లేనివారికి, అర్హత ఉండి ఇప్పటివరకు నమోదు చేసుకోని వారికి కోసం..

### – బీపీ నాయక్ చేపట్టి మాన్యువల్ ప్రక్రియ

**ఖమ్మం/ వైరా డిసెంబర్ 31 (అక్షరంన్యూస్)**
ఇందిరమ్మ ఇల్లు సర్వే యాప్ లో మీ పేరు రాలేదా? ప్రజా పాలనలో దరఖాస్తు చేసినా మీ పేరు యాప్ కనిపించడం లేదా?ఇందిరమ్మ ఇల్లు సర్వే కోసం మీ పేరుని నమోదు చేసుకోవాలా?బోనకల్/మండలం: అర్హతలు ఉండి ఇందిరమ్మ ఇల్లు సర్వే యాప్ లో పేర్లు లేనట్టు వారు, ఆందోళన చెందాల్సిన అవసరం ఏమీ లేదు. వారు తప్పకుండా దిగువ ఇచ్చిన ఫామ్ ని పూర్తి చేసి స్థానిక గ్రామపంచాయతీ కార్యదర్శి, లేదా మండల అధికారులకు అందజేయగలరని మనవి.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మీ స్థితిగతులను వివరాలను తప్పకుండా నమోదు చేసుకోవాలని కాంగ్రెస్ యువ నాయకులు బీపీ నాయక్ సూచించారు.ధన్యవాదాలు ఈ ప్రక్రియ కోసం 2025 జనవరి 4,5 తారీకుల్లో హెూమ్ హెల్ప్ డెస్క్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నారు.



## ఎంపీ వద్దిరాజు తెలంగాణ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు..



**ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 31 (అక్షరంన్యూస్)**
భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర నూతన సంవత్సరం సందర్భంగా తెలంగాణ ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఎంపీ రవిచంద్ర తెలంగాణ వాసులు, దేశవిదేశాలలో స్థిరపడిన, నివసిస్తున్న తెలంగాణ బిడ్డలందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పారు.నూతన సంవత్సరం-2025 ఆరంభం సందర్భంగా వేడుకలను ప్రశాంతంగా, ఆనందంగా, ఎటువంటి ప్రమాదాలు చోటుచేసుకోకుండా జరుపుకోవలసిందిగా,మద్యం సేవించి వాహనాలు నడుపొద్దని యువతకు ఎంపీ రవిచంద్ర హితవు పలికారు.కొత్త ఆలోచనలు, ఆకాంక్షలు, సుస్పష్టమైన లక్ష్యాన్ని ఎంచుకుని క్రమశిక్షణ, నిబద్ధత, పట్టుదలతో ముందుకు సాగుతూ జీవితంలో ఉన్నతంగా ఎదగాలని ఎంపీ వద్దిరాజు యువతను కోరారు.కొత్త సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రం పాడిపంటలతో తులతూగాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఎంపీ రవిచంద్ర అభిలషించారు.



# ఈ ఆహారంతో వృద్ధాప్య ఛాయలు దూరం..

ముఖంపై ముడతలతో త్వరగా కొందరిలో వృద్ధాప్యఛాయలు కనిపిస్తాయి. కొన్ని రకాల ఆహారాలను రోజూ తీసుకుంటే ఈ ప్రమాదానికి దూరంగా ఉండొచ్చంటున్నారు నిపుణులు.క్యాబేజీ.. ఏ,సీ,డీ విటమిన్లతోపాటు ఇండోల్–3–కార్బినోల్, యాంటీ ఆక్సిడెంట్స్ ఇందులో పుష్కలంగా ఉంటాయి. ఇవి యాంటీ ఏజింగ్ సమస్యను దరి చేరనివ్వవు. క్యాబేజీలోని బీటా కెరోటిన్ చర్మాన్ని ఆరోగ్యంగా మెరిపిస్తుంది.ద్రాక్ష.. వీటిలో యాంటీ ఆక్సిడెంట్లు, ఆరోగ్యకరమైన కొవ్వు, పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ద్రాక్షను రోజూ తీసుకోండి. ఫ్రీరాడికల్స్‌తో పోరాడి చర్మకణాలను నిత్యం ఆరోగ్యంగా ఉండేలా చూస్తాయి. మెరుగైన రక్తప్రసరణకు తోడ్పడి చర్మానికి సాగే గుణాన్నిస్తాయి.టొమాటో.. సి విటమిన్, లైకోపిన్ సహా యాంటీఆక్సిడెంట్స్ ఇందులో నిండుగా ఉంటాయి. ఇవి ము ఖంపై ముడతలు, గీతలను త్వరగా రానివ్వవు. ముఖచర్మాన్ని పొడారనివ్వకుండా ఆరోగ్యంగా, తేమగా ఉంచుతాయి. యాంటీ ఏజింగ్‌కు టొమాటో ఔషధంలా పనిచేస్తుంది.బ్లూబెర్రీ.. యాంటీ ఆక్సిడెంట్స్, సి, ఈ విటమిన్లు మెండుగా ఉండే ఈ పండ్లు ముఖచర్మానికి మృదుత్వాన్ని అందిస్తాయి. వాతావరణ కాలుష్యం, సూర్యరశ్మి నుంచి చర్మాన్ని సంరక్షించడమే కాకుండా, హైపర్ పిగ్మెంటేషన్ సమస్యను దరిచేరనివ్వవు. సాల్సిలిక్ యాసిడ్ సమృద్ధిగా ఉండి, చర్మంలోని మృతకణాలను బయటకు పంపుతుంది. ఈ పండ్లలోని సి విటమిన్, యాంతోసయానిన్ శరీరంలో కొల్లాజెన్ ఉత్పత్తికి తోడ్పడి చర్మానికి సాగే గుణాన్ని అందిస్తుంది. వీటిలోనూ.. చేపలు, గుడ్లు, వెల్లుల్లి, సిట్రస్ ఫలాలను రోజూ ఆహారంలో తీసుకుంటే వీటిలో పుష్కలంగా ఉండే కొల్లాజెన్ గుణాన్నిస్తుంది. ఆకుకూరల్లో నీటిశాతం ఎక్కువగా ఉండటంతో ఇవి చర్మకణాలను ఆరోగ్యంగా ఉంచుతాయి. తాజాగా మెరిసేలా చేసి ముందస్తు వృద్ధాప్యఛాయలను



# నొప్పులు తగ్గించే యూకలిప్టస్!

సీజన్ మారగానే ముక్కు అదే పనిగా కారడం, దగ్గూ... ఒళ్లు నొప్పులు వంటివి ఇబ్బంది పెడుతుంటాయి. ఇలాంటప్పుడు చిన్న ఇబ్బందికే మాత్రలు వేసుకోవడం ఎందుకు అనుకునేవారు ఈ యూకలిప్టస్ ఆయిల్‌ని వాడి చూడండి... ముక్కు అదే పనిగా కారడం...లేదా దిబ్బడేయడం వంటివి జరిగితే కొబ్బరినూనెలో మూడుచుక్కల యూకలిప్టస్ నూనె కలిపి ఛాతీకీ, ముక్కుకు రాసుకుని పడుకుంటే ఉపశమనం లభిస్తుంది. ఈ నూనెని నేరుగా చర్మంపై రాస్తే ఆ మంటకి చర్మం కందిపోతుంది కాబట్టే ఇలా కొబ్బరి నూనె కలిపి రాయడం. కేవలం కొబ్బరి నూనె అనే కాదు రసాయనాలు లేని ఏ నూనెతో అయినా యూకలిప్టస్ గాఢతని తగ్గించుకోవచ్చు. ఒళ్లంతా నొప్పులూ, మెడనొప్పీ, కండరాలు పట్టేయడం వంటివి ఉన్నప్పుడు బాదం నూనెలో రెండు చుక్కల యూకలిప్టస్ నూనెని కలిపి నొప్పులున్న ప్రాంతంలో రుద్దితే నొప్పి నుంచి ఉపశమనం దొరుకుతుంది. లేదంటే స్నానం చేసే నీళ్లల్లో రెండు చుక్కలు కలిపి చేయండి. ఉపశమనం లభిస్తుంది. ఒత్తిడిగా ఉన్నా, తలనొప్పి వేధిస్తున్నా రెండు చుక్కలు జేబురుమాల్లో వేసుకుని వాసన చూడండి. ఇట్టే మాయమవుతాయి. అయితే, ఏ పని చేసినా మితంగా చేయాలనే సూత్రం మరిచిపోవద్దు.

# మరకలు పోగొట్టే పంచదార



ఆహారపదార్థాలకు తీపి తెచ్చే పంచదారంటే మెచ్చనిది ఎవరు? కానీ, దీన్ని ఆహారంలో ఎంత తక్కువ వాడితే అంత మంచిదంటారు వైద్యులు.మరి దీన్ని కొంచెం వినియోగిస్తే చాలు...మరెన్నో ప్రయోజనాలూ ఉన్నాయని మీకు తెలుసా? అవేంటంటే... పూలవాజుల్లో నీళ్లు మార్చిన ప్రతిసారీ ఆ నీళ్లలో పావుకప్పు పంచదార కూడా కలిపితే పూలు వాడిపోకుండా తాజాగా ఉంటాయి. బేక్ చేసిన బిస్కెట్లూ, పఫ్‌లు నిల్వ చేస్తుంటే ఆ డబ్బాలో ఓ చిన్నమూటలో పంచదారని వేసి పెట్టండి. పదార్థాలు నిల్వ వాసన రాకుండా ఉంటాయి. గడ్డిజాతి మొక్కల్ని(పోర్ట్యులాకా, లెమన్‌గ్రాస్, వీట్‌గ్రాస్)వంటివి పెంచేటప్పుడు మొదట్లో కొద్దిగా పంచదారని వేయండి. చక్కగా ఏపుగా ఎదుగుతాయి. దుస్తులపై పడ్డ ఆకు మరకలు పోవాలంటే గోరువెచ్చని నీళ్లలో పంచదారని కలిపి ఆ నీళ్లని మరకపై చిలకరించి పావుగంటపాటు వదిలేయాలి. కాసేపటికి సబ్బుతో ఉతికేస్తే మరక మాయమవుతుంది. చేతికంటిన మొండి గ్రీజు మరకలు పోవాలంటే... కొద్దిగా పంచదార చల్లుకుని తర్వాత సబ్బుతో కడిగేసుకుంటే సరి. సులువుగా వదులుతుంది.

# పండ్లు ఎలా తినాలి? : పండ్లను తినేటప్పుడు ఇలాంటి పొరపాట్లు అస్సలు చేయకండి..



పండ్లను సర్వ్ చేయడం ఆరోగ్యానికి మంచిదని తెలిసిందే. పండ్లు శరీరానికి పోషకాలను అందిస్తాయి. సహజసిద్ధంగా లభించే పండ్లలో అనేక పోషక గుణాలున్నాయి. రకరకాల పండ్లను తీసుకోవడం శరీరానికి ఎంతో అవసరం. విటమిన్లు పుష్కలంగా ఉండే పండ్లు జీర్ణక్రియను సులభతరం చేస్తాయి.కొన్ని పండ్లకు చర్మం రంగును తగ్గించి, వయస్సుతో వచ్చే ముడతలను నివారించే శక్తి కూడా ఉంది. అందుకే జబ్బు వస్తే పండ్లు తినమని వైద్యులు సూచిస్తుంటారు. మరికొందరు పండ్లను ఏదో ఒక విధంగా తింటారు.కొందరు పండ్లను పచ్చిగా తింటారు. మరికొందరు జ్యూస్, మిల్క్ షేక్ తాగుతారు. పండు నుండి లభించే పండులో ఎటువంటి మార్పు లేదు, అది ఎంత సేవించినప్పటికీ. అయితే, మనం పండ్లను సరిగ్గా తినకపోతే, అది అందించే విటమిన్లను మనం కోల్పోతామని మీకు తెలుసా? అవును, పండ్లు యొక్క ఆరోగ్య ప్రయోజనాలను పెంచడానికి, మనం వాటిని సరిగ్గా తినడం చాలా ముఖ్యం.సరిగ్గా తినకపోతే మనం కూడా తినలేం. కాబట్టి పండ్లు సరిగ్గా తినడం ఎలా? సరైన మార్గం ఏమిటి? ప్రయోజనాలు ఏమిటి? దానికి సంబంధించిన పూర్తి సమాచారం ఇదిగో.ఈ 4 తప్పులు పండు యొక్క ప్రయోజనాలను ప్రభావితం చేస్తాయి!

**1. మిక్సింగ్ మరియు తినేటప్పుడు దీన్ని గుర్తుంచుకోండి!**

వివిధ పండ్లను మిక్స్ చేసి తినేటప్పుడు కాంబినేషన్ సరిగ్గా ఉండాలి. అవును, తీపి పండ్లను సిట్రిక్ పండ్లతో కలపకుండా తినడం మంచిది. మిక్స్డ్ ఫ్రూట్స్ తింటుంటే తీపి పండ్లను మాత్రమే ఎంచుకోవాలి. మీరు పుల్లని పండ్లు తింటే, పుల్లని పండ్లు మాత్రమే తినండి. ఎందుకంటే ఒక్కో పండు మీ పొట్టలో వివిధ జీర్ణ రసాలను విడుదల చేస్తుంది. ఉదాహరణకు, పైనాపిల్ మరియు నారింజను మామిడితో ఎప్పుడూ కలపకూడదు. పుచ్చకాయతో కలిపిన ఏ పండ్లను తినవద్దు. ఎందుకంటే పుచ్చకాయ పండులో నీటిశాతం ఎక్కువగా ఉండడంతో పాటు త్వరగా జీర్ణమయ్యే శక్తిని కలిగి ఉంటుంది.పుచ్చకాయ పండులో ఉన్నంతగా జీర్ణమయ్యే శక్తి మరే పండులోనూ లేదు. కాబట్టి మీరు పుచ్చకాయ తినాలనుకుంటే, దానిని మాత్రమే తినండి. కలవకండి.అన్నవాహిక క్యాన్సర్ లక్షణాలు ఏమిటి? ఈ క్యాన్సర్‌కు కారణమేమిటి?అన్నవాహిక క్యాన్సర్ లక్షణాలు ఏమిటి? ఈ క్యాన్సర్‌కు కారణమేమిటి?

**2. పండ్ల కోసం ఉప్పు–చాట్ మసాలాను ఉపయోగించవద్దు!**

ఇప్పుడు నగరాల్లో ప్రతిచోటా మీరు పండు బండ్లను కనుగొనవచ్చు. రుచిగా ఉండేందుకు చాట్ మసాలా, ఉప్పు కలుపుతారు. చాలా మంది ఫ్రూట్ బాల్ ప్రేమికులు ఈ కలయికను ఇష్టపడతారు. అయితే మీకు ఒకటి తెలుసా? ఇలా ఉప్పు మరియు చాట్ మసాలా పండు శరీరానికి మంచిది కాదు. అవును, పండులో ఉప్పు కలపడం వల్ల వెంటనే పండు నుండి నీరు విడుదలవుతుంది. ఈ నీరు పండ్ల నుండి పోషకాలను వేరు చేస్తుంది. అందువలన, ఉప్పు కలిపిన పండు విటమిన్లు లేకుండా తింటారు. అలాగే ఉప్పు, చాట్ మసాలాలో ఉండే సోడియం మన శరీరంలో నీరు నిలుపుకునేలా చేయడం వల్ల కిడ్నీలకు మంచిది కాదు. కాబట్టి మీరు పండ్లను తినేవారైతే, దానికి ఎప్పుడూ ఉప్పు మరియు చాట్ మసాలా వేయకండి. ఇది మీ ఆరోగ్యాన్ని ప్రతికూలంగా ప్రభావితం చేస్తుంది.

**3. రాత్రి భోజనం తర్వాత పండ్లు తినవద్దు!**

భోజనం తర్వాత పండ్లు తినడం మంచిది. భోజనం చేసిన తర్వాత పండు తినాలని మనసు చెబుతోంది. ఇంకెప్పుడూ ఇలా చేయవద్దు. ఎందుకంటే భోజనం తర్వాత పండ్లు తింటే అది జీర్ణక్రియపై ప్రభావం చూపుతుంది. పండ్లలోని చక్కెర కంటెంట్ కార్బోహైడ్రేట్లు మరియు ప్రోటీన్లతో పులియబెట్టి, జీర్ణక్రియ ప్రక్రియను నెమ్మదిస్తుంది. ఇది జీర్ణవ్యవస్థపై చాలా ఒత్తిడిని కలిగిస్తుంది. కాబట్టి ఈ సమయంలో మీరు కడుపు నొప్పి మరియు ఇతర సమస్యలతో బాధపడవచ్చు. కాబట్టి భోజనం చేసిన వెంటనే పండ్లు తినడం మంచిది కాదు. పండ్లు తినడానికి ఉత్తమ సమయం కనీసం 30 నిమిషాల నుండి ఒక గంట భోజనం తర్వాత మరియు ప్రతి ఉదయం ఖాళీ కడుపుతో.

**4. పండు కోసిన తర్వాత కడగవద్దు!**


పండ్లను కత్తిరించిన తర్వాత వాటిని ఎప్పుడూ కడగాలి. పండ్లు మరియు కూరగాయలను తినడానికి ముందు కడగడం మంచిది, కోసిన తర్వాత ఎప్పుడూ. కోసిన తర్వాత పండును కడిగితే అందులోని విటమిన్లు, మినరల్స్ కూడా కొట్టుకుపోతాయి. కాబట్టి పండు ఉపయోగించేటప్పుడు ఈ పొరపాట్లు చేయకండి.

**5. పండు కోసం ఇతర ఆలోచనలు!**

ఇది కాకుండా, ఉదయం తర్వాత పండు తినే సమయం మధ్యాహ్నం. అంటే కొన్ని కారణాల వల్ల మీరు ఉదయం పండు తినలేకపోతే, మధ్యాహ్నం మాత్రమే తినవచ్చు. ఉదయాన్నే పండ్లు తినడం చాలా మంచిది. మీరు నిత్యం వ్యాయామం చేసే వారైతే, వ్యాయామానికి అరగంట ముందు పండ్లను తినడం వల్ల వ్యాయామానికి కావాల్సిన శక్తి, నీరు అందుతాయి. ఇది మీ వ్యాయామాన్ని మరింత ప్రభావవంతంగా చేస్తుంది.

# పొట్ట తగ్గాలంటే.. ఇవి..!

వ్యాయామం చేయకపోవడం, జీవనశైలిలో మార్పుల నేపథ్యంలో బరువుతో పాటు పొట్ట కూడా పెరుగుతుంది. అలాంటప్పుడు కొవ్వు పదార్థాలు తగ్గించడం మాత్రమే కాదు.. కొన్ని పదార్థాలను రోజూ తీసుకోవాలి.వాటిలోని పోషకాలు పొట్ట చుట్టూ కొవ్వు పేరుకోకుండా చూస్తాయి.మోనోశ్యాచురేటెడ్ ఫ్యాట్స్ శరీరంలో కొవ్వును కరిగించే శక్తిని పెంచుతాయని పలు అధ్యయనాలు చెబుతున్నాయి. వీటివల్ల శరీరంలో నీరు కూడా పేరుకోకుండా ఉంటుంది. ఆ పోషకాలు అందాలంటే బాదంతో పాటు ఇతర నట్స్ కూడా తినాలి.ఉదయం పూట నూనెతో చేసిన అల్పాహారాలకు బదులుగా ఓట్స్‌కి ప్రాధాన్యం ఇవ్వాలి. తద్వారా జీవక్రియల రేటు వృద్ధి అవుతుంది. రక్తంలో చక్కెర స్థాయులు అదుపులో ఉంటాయి. తక్షణ శక్తి అంది ఎక్కువ సమయం ఆకలి వేయదు. దీనిలోని పీచు కూడా జీర్ణవ్యవస్థకు ఎంతో మేలు చేస్తుంది. ఓట్స్ తీసుకునేటప్పుడు అందులో చక్కెరకు బదులుగా ఏవైనా తాజా పండ్ల ముక్కలు, రసాలు కలిపితే సహజ చక్కెర్లు అందుతాయి. పొట్ట వస్తుందనే భయం కూడా ఉండదు.మాంసకృత్తులు అధికంగా అందించే గుడ్డు పొట్ట చుట్టూ ఉండే కొవ్వుని కరిగించడంలో కీలకపాత్ర పోషిస్తుంది. ముఖ్యంగా తెల్లసొన తీసుకోవడం వల్ల బి12, డి విటమిన్లు, ఒమేగా–3 ఫ్యాటీ ఆమ్లాలు శరీరానికి అధికంగా అందుతాయి. ఇవి బరువు తగ్గడంలో కీలక పాత్ర పోషిస్తాయి. దీనివల్ల ఎముక సాంద్రత పెరుగుతుంది. గుండె పని తీరు కూడా మెరుగవుతుంది.



## అధ్యాపకుల సంఘం రాష్ట్ర కార్యదర్శిగా రమేష్



సంగారెడ్డి / జహీరాబాద్ / డిసెంబర్ 31 / అక్షరం న్యూస్

సంగారెడ్డి: కోహిర్ తెలంగాణ బీసీ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గంలోకి కోహిర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకుడికి స్థానం దక్కింది. హైదరాబాదులో ఆ సంఘం రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈమేరకు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫిజిక్స్ లెక్చరర్గా విధులు నిర్వహిస్తున్న కడారి రమేష్ను రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గుట్టలు పట్టాలు చేయడంలో తహసీల్దార్ “పుష్ప”లత తగ్గిందేలే అంటున్న తీర్థాల కొమురెల్లి...



పెద్దపెల్లి జిల్లా/ ముత్తారం / డిసెంబర్ 31 (అక్షరం న్యూస్ ):ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి రెవెన్యూ గ్రామ శివారులోని ఎర్రమట్టి గుట్టలను పరుపు బండలను ముత్తారం మండలం తహసీల్దార్ గా విధులు నిర్వహించి బదిలీ అయిన పుష్పలత డబ్బులు దండుకొని పట్టాలిచ్చిందని రైతు నాయకుడు తీర్థాల కొమురెల్లి ఒక ప్రకటనలో ఆరోపించారు . ముత్తారం మండలం తహసీల్దర్ గా విధులు నిర్వహిస్తున్న సమయంలో తన యొక్క భూమి పట్టా చేయమని కోరగా 50.000/- రూపాయలు లంచంగా తీస్కొని తనకు పట్టా చేయవలసిన భూమిని కర్రే శాంతమ్మ వద్ద 1 లక్ష రూపాయలు లంచంగా తీస్కొని అక్రమంగా కర్రే శాంతమ్మకు పట్టా చేసినట్లు తెలిపారు. ఈ విషయంలో ముత్తారం మండల మాజీ తహసీల్దర్ పుష్పలతను సస్పెండ్ చేసి శాఖపరమైన చర్యలతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకుని వీలైతే శాశ్వతంగా విధుల నుండి తొలిగించాలని తీర్థలా కొమురెల్లి డిమాండ్ చేశారు.

## మంత్రి దుదిల్లశ్రీధర్ బాబుకు వినతి పత్రం...



పెద్దపెల్లి జిల్లా/ ముత్తారం / డిసెంబర్ 31 (అక్షరం న్యూస్ ):

ముత్తారం గ్రామ ముదిరాజ్ కులస్తులకు సంబంధించిన ఇంటి స్థలాల శాశ్వత పట్టాల కోసం మంగళవారం రోజున ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబును మండల నాయకులతో ముదిరాజ్ కులస్తులు కలవడం జరిగింది. ఈ సందర్భంగా వారి యొక్క ఇంటి స్థలాలకు సంబంధించిన సమస్యను మంత్రి శ్రీధర్ బాబు కు తెలుపగా వారి సమస్యపై వెంటనే స్పందించి పెద్దపల్లి కలెక్టర్ తో మాట్లాడి వారందరికీ కూడా పట్టాలు మంజూరు చేయవలసిందిగా ఆదేశాలు జారీచేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటిసి నాగినేని జగన్మోహనరావు, మాజీ సర్పంచ్ తాటిపాముల వకులరాణి-శంకర్, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ బొల్నేని బుచ్చంరావు,ముదిరాజ్ సొసైటీ సెకరేటరీ కుక్కల చందు, ముదిరాజ్ సంఘం గ్రామ అధ్యక్షులు పెయ్యాల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## అండర్ -14 హాకి నేషనల్ టోర్నమెంట్ కి ఎంపికైన సైనిక్ స్కూల్ విద్యార్థి



### ఎంపికైన 8వ గ్రేడ్ విద్యార్థి మాస్టర్ పీ. దుర్గరాజు

చొప్పదండి /కరీంనగర్, డిసెంబర్ 31 (అక్షరం న్యూస్ )

జనవరి 2వ తేదీ నుండి 7వ తేదీ వరకు మధ్యప్రదేశ్ రాష్ట్రం లోని భోపాల్ లో జరిగే నేషనల్ లెవెల్ హాకీ ఛాంపియన్ షిప్ ఎస్జీఎఫ్ అండర్ -14 సంసత్సరాల హాకీ నేషనల్ టోర్నమెంట్ కు చొప్పదండి మండలములోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల సైనిక పాఠశాల రుక్మాపూర్ కు చెందిన 8వ గ్రేడ్ విద్యార్థి మాస్టర్ పి. దుర్గారాజు ఎంపికయ్యాడు . ఈ విద్యార్థిని పాఠశాల డైరెక్టర్ కర్నల్ కేసీ రావు, ప్రిన్సిపల్ జి కాళహస్తి, సీనియర్ వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ , జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ ప్రమోద్ రాజు , పీడీ ఇనాక్ బాలసుందర్రావు , పీఈటీ విక్రమ్ ,సిబ్బంది అభినందించారు.

## కన్నవాళ్లకు కన్నీళ్లను మిగుల్చొద్దు.పరకాల బిజెపి కాంటెస్ట్ ఎమ్మెల్యే. డా. పగడాల. కాళీ ప్రసాద్

**- నియోజకవర్గం ప్రజల రాక్షనే ముఖ్య ఉద్దేశం**



వరంగల్ జిల్లా /మొలుగు రోడ్డు /అక్షరం న్యూస్ :న్యూ ఇయర్ వేళ. పాత సంవత్సరానికి వీడ్కోలు చెబుతూ కొత్త సంవత్సరానికి ఆహ్వానం పలికేందుకు గాను పార్టీలు చేసుకుంటున్నారు. అర్ధరాత్రి వేళ ఇతరులకు ఇబ్బందులు కలిగేలా చేయొద్దు. అతివేగంగా వాహనాలు నడిపి ప్రాణాలు కోల్పోయి కన్నవాళ్లకు కన్నీరు మిగుల్చొద్దు. ఒక్క రోజు సంతోషం కోసం జీవితాన్ని ఫణంగా పెట్టవద్దు.మితిమీరి తాగడం.. రాంగ్ రూట్లో డ్రైవింగ్ చేయొద్దు.కొత్త ఆశలతో అనుభూతులతో కొత్త ఆశయాలతో కొత్త సంవత్సరాన్ని స్వాగతిద్దాం డా.పగడాల కాళీ ప్రసాద్రావు బీజేపీ రాష్ట్ర నాయకులు పరకాల నియోజకవర్గం కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అన్నాడు.

## 2024 వీడ్కోలు 2025 కి స్వాగతం- డాక్టర్ అనితా రెడ్డి



హన్మకొండ జిల్లా /నక్కలగుట్ట /అక్షరం న్యూస్ : వరల్డ్ వైజ్ కన్జుమర్ రైట్స్ అండ్ ప్రొటెక్షన్ నేషనల్ వైస్ చైర్మన్, కాకతీయ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యురాలు డాక్టర్ అనితా రెడ్డి ఆధ్వర్యంలో హన్మకొండలోని స్పందన మానసిక దివ్యాంగుల, భధిరనల ఆశ్రమంలో నిర్వహించిన 2024 వీడ్కోలు 2025 స్వాగత కార్యక్రమం ఏర్పాటు చేసి ఆనందంగా పిల్లలతో కేక్ ను కట్ చేయించారు. పిల్లలు సరదాగా పాటలు పాడి వినిపించారు, డాన్స్ చేసి అలరించారు. ఈ సందర్భంగా డాక్టర్ అనితా రెడ్డి మాట్లాడుతూ న్యూ ఇయర్ సంబరాల పేరిట ఒక్కొక్కరూ ఎంతో కర్చు పెడుతుంటారు,కానీ కల్మషము ఎరుగని ఈ పిల్లలతో జరిపి కొత్త సంవత్సరానికి స్వాగతం పలకాలని ఇలా ఇక్కడ ఏర్పాటు చేసామని ఏదైనా వేడుక అంటే పది మందికి ఆనందాన్ని పంచేది కావలని అన్నారు. 2024 శాంతియుతంగా ముగిసినందుకు కృతజ్ఞతలు తెలియచేస్తూ 2025 అందరికీ మంచి జరిగాలని , ప్రపంచశాంతి కోరుకుంటూ సంబరాలు నిర్వహించి పండ్లు స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది.దివ్యాంగ్నుల సేవ దైవ సేవ అని అన్నారు. ఊ కార్యక్రమంలో డాక్టర్ అనితా రెడ్డి , సుచరిత, హరిత, వసుధ, రాజేందర్ రెడ్డి, సిబ్బంది, పిల్లలు,తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ మేయర్ సోదరుని మృతదేహన్ని సందర్శించిన పరకాల మాజీ ఎమ్మెల్యే. చల్లా ధర్మ రెడ్డి



వరంగల్ జిల్లా /చింతల్ /అక్షరం న్యూస్ :గత కొంత కాలం నుంచి వరంగల్ మున్సిపాల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ రిజ్వాన షమీం మసూద్ సోదరుడు అనారోగ్యంతో అకాల మరణం చెందాడు. మాజీ ఎమ్మెల్యే ధర్మ రెడ్డి వారి నివాసానికి వెళ్లి పార్ధివా దేహానికి నివాళులర్పించడు.ఆయన వెంట ధర్మారం కార్పొరేటర్ సుంకరి శివ, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

## గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మెన్ గా తలారి మల్లేష్



రంగారెడ్డి/ రాజేంద్రనగర్/ గండిపేట్/ డిసెంబర్ 31/ అక్షరం న్యూస్:

గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మెన్ గా తనను ఎన్నుకోవడం సంతోషంగా ఉందని మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ తలారి మల్లేష్ అన్నారు. ఆయనను మార్కెట్ కమిటీ చైర్మెన్గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయిన నేపథ్యంలో ఆయన స్పందించారు. ఖానాపూర్ గ్రామ సర్పంచ్ నుంచి గండిపేట్ మండల ఎంపీపీ వరకు నిరంతరం ప్రజల సమస్యల పరిష్కారంలో తలమునకలై పనిచేశానని గుర్తు చేశారు. ఇంకా ఎన్నో సేవా కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు. తన సేవ దృక్పథాన్ని గుర్తించిన పెద్దలు తనకు ఈ అవకాశాన్ని కల్పించడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

## బీజేఎంసీలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే ..పాల్గొన్న కమిషనర్ శరత్చంద్ర



రంగారెడ్డి/ రాజేంద్రనగర్/ గండిపేట్/ డిసెంబర్ 31/ అక్షరం న్యూస్:

బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల సర్వేను ప్రత్యేకంగా చేపట్టడం జరుగుతుందని కార్పొరేషన్ కమిషనర్ శరత్చంద్ర వెల్లడించారు. మంగళవారం కార్పొరేషన్ పరిధిలో ఇండ్ల సర్వే రీ వెరిఫికేషన్ కార్యక్రమంలో కమిషనర్ శరత్ చంద్ర పాల్గొన్నారు. 10 వ డివిజన్ సాయిబాబా నగర్ కాలనీలో ఈ సర్వే రీ వెరిఫికేషన్ చేపట్టారు. ఈ సందర్భంగా కమిషనర్ శరత్చంద్ర మాట్లాడుతూ.. కార్పొరేషన్ లో ఇందిరమ్మ ఇళ్ల సర్వే కార్యక్రమానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపడుతున్నామని అన్నారు. ప్రజల నుంచి సరైన వివరాలను సేకరించి నమోదు చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్వో శివకుమార్, బిల్ కలెక్టర్ మహిపాల్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బీజేఎంసీలో చెత్తను వేరు చేసి ఇవ్వాలి

**కమిషనర్ శరత్చంద్ర**



రంగారెడ్డి/ రాజేంద్రనగర్/ గండిపేట్/ డిసెంబర్ 31/ అక్షరం న్యూస్:

ప్రజలు చెత్తను తడి పొడి చెత్తలుగా వేరు చేసి ఇవ్వాలని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర అన్నారు. మంగళవారం కార్పొరేషన్ పరిధిలోని ఒకటో డివిజన్ సాయి వాల్మీకి నగర్ కాలనీ, రెండో డివిజన్ మాధవి నగర్ కాలనీ, మూడవ డివిజన్ హైదర్ షా కోట్ లో ఇంటింటికి తిరిగి చెత్త సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తడి పొడి చెత్తను వేరు చేసి ఇవ్వాలని ఆకాంక్షించారు. అనంతరం కమిషనర్ శరత్చంద్ర మాట్లాడుతూ.. కార్పొరేషన్ లో ప్రజలు చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా చూసుకోవాలని అన్నారు. మున్సిపల్ సిబ్బంది ఇంటికి వస్తే వారికి చెత్తను అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ జవాన్లు రామాంజులు, మల్లేష్, రాము తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకల ప్రత్యేక పూజలు

రంగారెడ్డి/ రాజేంద్రనగర్/ గండిపేట్/ డిసెంబర్ 31/ అక్షరం న్యూస్:

నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని కాటేదాన్ టీఎన్జీఎస్ కాలనీ మణికంఠ హిల్స్ శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమాలను అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో చేపట్టనున్నట్లు వివరించారు. ఉదయం 5.30 గంటలకు గణపతి హోమం, గణపతి అభిషేకం, 7 గంటలకు అయ్యప్పస్వామి అభిషేకాలు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ మేరకు తీర్థప్రసాదాలను స్వీకరించాలని స్వాములు, సివిల్ భక్తులు స్వామివారిని దర్శించుకోవడానికి అవకాశం కల్పించినట్లు నిర్వాహకులు వెల్లడించారు. మరిన్ని వివరాలకు 8008114409, 9391018367, 9391001243 లలో సంప్రదించాలన్నారు.

## సత్తుపల్లి నియోజకవర్గం ప్రజలకు నూతన సంవ్సతర శుభాకాంక్షులు ..

**జిల్లా యువజన విభాగం నాయకులు అడపా అనిల్ చౌదరి**



ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 31 (అక్షరంన్యూస్)

సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలకు ప్రజాప్రతినిధులకు అధికారులకు కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు జిల్లా కాంగ్రెస్ పార్టీ విభాగం నాయకులు అడపా అనిల్ చౌదరి తెలిపారు. నియోజవర్గ లోని అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని, కొత్త సంవత్సరంలో నూతన ఆలోచనలతో రాష్ట్ర ప్రజలు తమ లక్ష్యాలను సాధించుకోవాలని అడపా అనిల్ చౌదరి ఆకాంక్షించారు. నూతన సంవత్సరంలో మంచి ఫలితాలు సాధించే విధంగా ప్రతి ఒక్కరూ నూతన ప్రణాళికలు రూపొందించుకుని విజయమార్గంలో పయనించాలని ఆయన పేర్కొన్నారు. 2025 సంవత్సరం తెలంగాణ ప్రజలందరికి శుభాలు, సంతోషాలు నింపే సంవత్సరం కావాలని అడపా అనిల్ చౌదరిఆకాంక్షించారు.

## అర్ కృష్ణయ్యచేతుల మీదుగా జ్ఞాపికను అందుకున్నజిల్లాఅధ్యక్షుడుచింతల శంకర్



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/డిసెంబర్ 31/అక్షరం న్యూస్ బీ హైదరాబాద్ లోని కాచిగూ డ అభినందన్ గ్రాండ్ హోటల్ లో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు అర్ కృష్ణయ్య సమక్షంలో తెలంగాణ బీసీ లెక్చరర్స్ సంఘంఅధ్యక్షుడిగా కాముని సు దర్శన్ ఎన్నికైనసందర్భంగా ఆర్ కృష్ణయ్య ఆయనకుశాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేశారుఅనంతరం బీసీలను చైతన్య పరుస్తున్న కామారెడ్డి జిల్లా జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు చింతలశంకర్ ను ఆర్ కృష్ణయ్య శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూబిసిలు ఐక్యతతోముం దుకు సాగాలనీ జ్యోతిభాపు లేసావిత్రి బా యి పూలే లాంటి మహనీయులను స్ఫూర్తి గా తీసుకొని అన్నిరంగాల్లో సాధికారత సా ధించాలని అన్నారుజిల్లా వ్యాప్తంగా బిసి లను చైతన్యం చేయ్యడమే తన లక్ష్యమని అన్నారు బిసిలజనాభాప్రకారంవిద్య ఉద్యో గ రంగాల్లో బిసిలకు వాటాదక్కినప్పుడే బీ సీలకు సామాజికంగా రక్షణగా ఉంటుందని అన్నారుఈకార్యక్రమంలో జాతీయబీసీసం క్షేమ సంఘంరాష్ట్ర జిల్లానాయకులు పాల్గొ న్నారు

## ఖమ్మం జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు..

### జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బాదావత్ సైదులు నాయక్



ఖమ్మం/వైరా డిసెంబర్ 31 (అక్షరంన్యూస్)

జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులుబాదావత్ సైదులు నాయక్ ఖమ్మం జిల్లా ప్రజా ప్రతినిధులకు అధికారులకు ప్రజలకు కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు అభిమానులకునూతన సంవత్సరం సందర్భంగా తెలంగాణ ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ బిడ్డలందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పారు.నూతన సంవత్సరం-2025 ఆరంభం సందర్భంగా వేడుకలను ప్రశాంతంగా, ఆనందంగా, ఎటువంటి ప్రమాదాలు చోటుచేసుకోకుండా జరుపుకోవలసిందిగా, మద్యం సేవించి వాహనాలు నడుపొద్దని యువతకు సైదులు నాయక్ హితవు పలికారు.కొత్త ఆలోచనలు, ఆకాంక్షలు, సుస్పష్టమైన లక్ష్యాన్ని ఎంచుకుని క్రమశిక్షణ, నిబద్ధత,పట్టుదలతో ముందుకు సాగుతూ జీవితంలో ఉన్నతంగా ఎదగాలని బాదావత్ సైదులు నాయక్ ఆకాంక్షించారు.యవతను కోరారు. కొత్త సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రం పాడిపంటలతో తులతూగాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఎంపీ రవిచంద్ర అభిలషించారు.

## సిరిసిల్ల పట్టణం 39 వ వార్డు లో సిఎంఆర్ రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ





### -లబ్ధిదారులకు పంపిణీ చేసిన స్థానిక కౌన్సిలర్ ఆకుల కృష్ణ

రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ డిసెంబర్ 31 (అక్షరం న్యూస్): సిరిసిల్ల పట్టణంలోని సర్దార్ నగర్ 39 వ వార్డులో లబ్ధిధారైన ధ్యావనపెల్లి సంధ్యకు 22,500 రూపాయల విలువగల సిఎంఆర్ రిలీఫ్ అండ్ చెక్కును స్థానిక కౌన్సిలర్ ఆకుల కృష్ణ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ ఆకుల కృష్ణ మాట్లాడుతూ పేద ప్రజలకు అన్ని రకాల వైద్య సేవలు అందిస్తూ ప్రైవేట్ పరంగా వైద్యం చేయించుకోలేని నిరుపేద కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులతో బాధపడకూడదని వారికి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి చెక్కులను మంజూరు చేయడం ఎంతో సంతోషకరమైన విషయమని అన్నారు. లబ్ధిదారులు మాట్లాడుతూ చెక్కులను మంజూరుకు సహకరించిన మాజీ మంత్రి సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ కు కౌన్సిలర్ ఆకుల కృష్ణ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆకుల కృష్ణ చిన్న తో పాటు కల్లపెల్లి శ్రీనివాస్ 39 వ వార్డు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గాజుల మనోహర్, 39 వ వార్డు బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శిఅన్నలదాస్ వెంకటేష్,తిరుపతి పాల్గొన్నారు.

## కొత్త సంవత్సరంలో ప్రజల కోసం పనిచేయాలి !

హైదరాబాద్, డిసెంబర్ 31 (అక్షరం న్యూస్

కొత్త సంవత్సరంలో అధికార విపక్షాలు పరస్పర విమర్శలు మాని ఇక ప్రజల కోసం పనిచేయాలి. ప్రజలు లక్ష్యంగా సమస్యలపై పోరాడాలి. నిర్మాణాత్మక పాత్ర పోషించాలి. లేకుంటే ప్రజల్లో ఇరు పక్షాల పట్ల ఏహ్యాభావం ఏర్పడగలదు. ఇకపోతే రాజకీయంగా 2024 సంవత్సరం కాంగ్రెస్‌కు కలసి రాగా..ప్రధాని మోడీకి మత్రం హెచ్చరిక చేసింది. రెండు పర్యాయాలు అత్యధిక మెజార్టీతో గెలిచిన బిజెపి..మొన్నటి సార్వత్రిక ఎన్నికల్లో మాత్రం బాగా దెబ్బతిని మెజార్టీకి దూరంగా ఉండాల్సిన దుస్థితి ఏర్పడింది. ఇదో హెచ్చరికగా గుర్తించాల్సిన మోడీ..అలా చేయడం లేదు. పాలనలో మార్పు కనిపించడం లేదు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పెద్దగా దృష్టి పెట్టడం లేదు. ఇదే ఏడాది కాంగ్రెస్ పార్టీకి కొద్దో గొప్పో కలిసొచ్చిందనే చెప్పాలి. ఎందుకంటే.. ఈ ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఆ పార్టీ ప్రతిపక్ష హోదాను దక్కించుకొంది. దీంతో లోక్‌సభలో ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రతిపక్ష నేతగా బాధ్యతలు చేపట్టారు. ఇక కేరళలోని వయనాడ్ లోక్ సభ స్థానానికి జరిగిన ఉప ఎన్నికల్లో ప్రియాంకగాంధీ భారీ మెజార్టీతో గెలుపొందారు. దాంతో ఆమె సైతంపార్లమెంట్ సభ్యురాలిగా తొలిసారిగా లోక్ సభలో అడుగు పెట్టారు. ఇది ఓ రకంగా సోనియా కుటుంబానికి కలిసి వచ్చిన అంశంగా చెప్పుకోవాలి. వారికి పార్టీలో ఇక తిరుగులేదన్న విధంగా పరిస్థితి మారింది. అన్నా చెల్లెళ్లు లోక్‌సభలో, తల్లి సోనియా రాజ్యసభలో ఉన్నారు. 2004 సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీయే కూటమి సారథ్యంలో మోదీ పాలన పగ్గాలు చేపట్టిన నాటి నుంచి వరుసగా జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో.. అంటే 2019లో సైతం కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష హోదాను దక్కించుకోలేదు. కానీ 2024 ఎన్నికల్లో మాత్రం ఆ పార్టీ ఆ హోదాను దక్కించుకోవడమే కాకుండా.. ప్రియాంక సైతం ఎంపీగా గెలుపొందారు. 2019 సార్వత్రిక ఎన్నికల్లో రాహుల్ గాంధీ.. తమ కుటుంబానికి కంచుకోట అయిన ఉత్తరప్రదేశ్‌లోని అమేథితోపాటు కేరళలోని వయనాడ్ నుంచి ఎన్నికల బరిలో నిలిచారు. అయితే అమేథి నుంచి బీజేపీ అభ్యర్థిగా స్మతీ ఇరానీ బరిలో నిలిచారు. దీంతో ఈ నియోజకవర్గం ప్రజలు ఆమెకు పట్టం కట్టారు. వయనాడ్ నుంచి రాహుల్ గెలుపొందారు. ఇక 2024 ఎన్నికల పోలింగ్ మొత్తం 7 దశల్లో జరిగింది. దీంతో వయనాడ్ ఎంపీ అభ్యర్థిగా రాహుల్ గాంధీ నామినేషన్ వేశారు. తొలి దశలోనే ఈ నియోజకవర్గం పోలింగ్ జరిగింది. అనంతరం రాయబరేలి నుంచి సైతం పోటీ చేయాలని ఆయనపై పార్టీ ఒత్తిడి తీసుకు వచ్చింది. దీంతో ఆయన ఆ స్థానం నుంచి బరిలో దిగారు. ఇక ఎన్నికల ఫలితాల్లో ఆయన రెండు స్థానాల నుంచి విజయకేతనం ఎగుర వేశారు. అయితే ఈ రెండు స్థానాల్లో ఒక స్థానాన్ని ఆయన వదులుకోవాల్సి వచ్చింది. దీంతో రాహుల్ గాంధీ వయనాడ్ స్థానాన్ని వదులు కోవాగా, ఈ స్థానానికి ఉప ఎన్నిక అనివార్యమైంది. దాంతో ఈ స్థానం నుంచి ప్రియాంక గాంధీని కాంగ్రెస్ పార్టీ బరిలో నిలిపింది. ఈ ఉప ఎన్నికల్లో ప్రియాంక గాంధీ అత్యధిక మెజార్టీతో గెలుపొందారు. అలా ఆమె సైతం లోక్ సభలో అడుగు పెట్టారు. అదీకాక.. కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా దేశంలోని వివిధ ప్రాంతాల్లో ప్రచార కార్యక్రమాల్లో మాత్రమే పాల్గొనే ప్రియాంక గాంధీ ఇలా లోక్ సభలో అడుగు పెట్టేందుకు వయనాడ్ వేదికగా మారింది. లోక్ సభలో ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీకి మరో గొంతుక ప్రియాంక రూపంలో తోడు అయినట్లు అయింది. మొన్నటి శీతాకాల సమావేశాల్లో ఆమె గట్టిగానే నిలబడ్డారు. తన సత్తా చాటారు. హర్యానా, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో వరుసగా పరాజయం పాలైన తర్వాత ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల గురించి కాంగ్రెస్ తన ఆందోళనా స్వరాన్ని పెంచింది. ఎన్నికల సమగ్రతకు సంబంధించి చాలా అంశాలున్నాయి. వాటి పట్ల భారత ఎన్నికల సంఘం స్వచ్ఛంగా వుండాల్సిన అవసరముంది. ఇదే సమయంలో ఎన్నికల సంఘం

తీరుపై సుప్రీంలో కేసు కూడా దాఖలు చేసింది. ఇ.వి.ఎం లను ఎలక్ట్రానిక్ ట్యాంపరింగ్ చేసే ముప్పు కొనసాగిందన్న వాదనతో కాంగ్రెస్ గొంతెత్తుతోంది. అది కూడా ఎంపిక చేసుకున్న అంశాలపైనే, అందులోనూ ఓడిపోయిన వాటిపైనే మాట్లాడుతోంది. ఇ.వి.ఎం లకు సంబంధించి అవకతవకల ముప్పు వుందని సూచించేలా పరోక్షంగా లేదా ముందుగానే ప్రోగ్రామింగ్ చేయడం ద్వారా ట్యాంపరింగ్ జరిగి వుంటుందన డానికి ఎలాంటి ఆధారాలు లేవని కాంగ్రెస్ నేతలే కొందరు బహిరంగంగా అభిప్రాయపడ్డారు. ఇద్దరు ప్రతిపక్ష నేతలు నేషనల్ కాన్ఫరెన్స్ నేత, జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా, తృణమూల్ కాంగ్రెస్ నేత అభిషేక్ బెనర్జీ కూడా ఈ ఆరోపణలతో తమకు సంబంధం లేదని అన్నారు. ఇ.వి.ఎం లలో చాలా కచ్చితంగా, తెలివిగా అవకతవకలకు పాల్పడ్డారని భావించేందుకు వీల్లేదు. ఎందుకంటే, కొన్ని రాష్ట్రాల్లో బిజెపి విజయం సాధించింది, మరికొన్ని రాష్ట్రాల్లో ఓడిపోయింది. కాబట్టి ఇక్కడ ఆ లాజిక్ పని చేయడం లేదు. ఇదంతా కాకపోయినా 2024 సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి సంపూర్ణ మెజారిటీని సాధించలేకపోయింది. పైగా, ఈ ఫలితాలన్నీ మరీ ముఖ్యంగా హర్యానా, మహారాష్ట్ర, జార్ఖండ్ ఫలితాలు సామాజిక, రాజకీయ సమీకరణలు ఎలా పనిచేసినవో సరిగానే వివరించాయి. మహారాష్ట్రలో ఇవిఎంల ట్యాంపరింగ్‌పై సుప్రియా కూడా విభేదించారు. ఇలా జరిగివుంటే అందరం ఓడిపోయేవారమన్న భావనను వ్యక్త పరిచారు. అంతెందుకు ఇవిఎంల ట్యాంపరింగ్ జరిగివుంటే బిజెపి కేంద్రంలో భారీ మెజార్టీతో గెలిచేవారు. రాయబరేలీ, అమేథీ, వయనాడ్‌లలో కూడా బిజెపి గెలిచివుండేది. కాబట్టి ఈ విషయాల జోలికి ఇక పోకపోవడమే మంచిది. ఇవిఎంల గురించి గతంలో ఎన్నికల సంఘం పలుమార్లు వివరణ ఇచ్చింది. కాంగ్రెస్ ఈ విషయంలో అతిగా మాట్లాడడం మానుకోవాలి. ఎందుకంటే ఇవిఎంల ట్యాంపరింగ్ జరిగివుంటే కాంగ్రెస్ ఈ స్థాయికి వచ్చేది కాదు. అలాగే మోడీ కూడా భారీ మెజార్టీతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకునే వారు. ఇకపోతే మోడీ కూడా ఎన్నికల ఫలితాలను బేరీజు వేసుకుని ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై దృష్టి పెట్టాలి. క్షుద్ర రాజకీయాలు మాని ప్రజా సంక్షేమంపై దృష్టి సారించకుంటే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు. కాంగ్రెస్ కూడా ప్రజల సమస్యలు ఎజెండాగా నిర్మాణాత్మక విపక్ష పాత్రను పోషించాలి.

## బాధిత కుటుంబాలనుపరామర్శించిన మా జీ మున్సిపల్ ఛైర్మన్ కుడుముల సత్యనా రాయణ



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/డిసెంబర్ 31/అక్షరంన్యూస్:ఎల్లారెడ్డి మండలంలోని అ న్నసాగర్ గ్రామానికి చెందిన కారంగుల అ శోక్ రెడ్డి తండ్రి రాంరెడ్డి ఎల్లారెడ్డిలోని నా గేశ్వరరావు ఆసుపత్రిలో అనారోగ్యంతో చి కిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్య నారాయణ మంగళవారం ఆస్పత్రికి వెళ్లి ప రామర్శించారు ఈసందర్భంగావారి కుటుం బ సభ్యులకుమనోధైర్యాన్ని కల్పించారు ఆ సుపత్రి వైద్యుడునాగేశ్వరరావునుకలిసి అ తని ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసు కుని మెరుగైన వైద్యంఅందించాలనిసూచిం చారుఅనంతరం అన్నసాగర్ గ్రామానికి చెం దిన అంకాళేశ్వర రెడ్డి కూతురు అనారో గ్యంతో మృతిచెందిన విషయం తెలుసుకు న్న ఆయనవారిఇంటికి వెళ్లికుటుంబసభ్యు లనుపరామర్శించి పాపమృతిపట్లసంతా పం తెలిపారుఅదేగ్రామనికి చెందిన మోహ న్ గౌడ్ తండ్రి చందర్ గౌడ్ అనారోగ్యంతో మృతి చెందగా చందర్ గౌడ్ పార్థివ దేహాని కి నివాళులు అర్పించారు ఆయన వెంటనేఎల్లారెడ్డి యూత్ వైస్ ప్రెసిడెంట్ కిరణ్ తేజ అన్నసాగర్ గ్రామ యూత్ అధ్యక్షుడు నసీ ర్ మాజీ ఎంపిటిసి గురుప్రతాప్ సీనియర్ నాయకులురామాగౌడ్ సాయగౌడ్ మొగుల గౌడ్ ప్రమోద్ గౌడ్ అహ్మద్ పాషాఅశోక్ రెడ్డి కాశిరం బాలయ్య తదితరులుఉన్నారు

## ఆందోళనకరంగా ఆహార ద్రవ్యోల్బణం

### పెరుగుతున్న ధరలతో సామాన్యులకు కష్టం

### దిగజారుతున్న జీవన ప్రమాణాలపై నిర్లక్ష్యం

హైదరాబాద్, డిసెంబర్ 31 (అక్షరం న్యూస్)

ద్రవ్యోల్బణాన్ని అదుపులోనే ఉంచామని చెబుతున్న మోడీ ప్రభుత్వం ఆహార ద్రవ్యోల్బణం పెరుగుదలపై మాత్రం అబద్దాలు చెబుతోంది. మరో వైపు నిత్యావసరాల ధరల అదుపునకు ఆహార పదార్థాల నిల్వలపై పరిమితులు, ఎగుమతులపై నిషేధం, ఎక్స్‌పోర్టులపై సుంకాల పెంపు వంటి కాయకల్ప చర్యలతో ప్రజలను మభ్య పెట్టాలని చూస్తోంది. ఆ చర్యలు ధరల పెరుగుదలను స్వల్పంగా కూడా కట్టడి చేయలేక పోతున్నాయని పూట గడవటం కష్టంగా పరిణమించిన ప్రజల దైనందన జీవనం తెలియజేస్తోంది. ఆహార ద్రవ్యోల్బణం పెరగడానికి మరొక ముఖ్య కారణం వ్యవసాయ సంక్షోభం, వాతావరణ మార్పులు. ప్రభుత్వ విధానాలు వ్యవసాయ రంగాన్ని బలిపీఠం మీదికి ఎక్కించగా, కరువులు, తుపాన్లు, ఇతర విపత్తులు సాగును ఛిన్నాభిన్నం చేస్తున్నాయి. దేశంలో ఆహార పదార్థాల ధరలు ఠారెత్తిస్తున్నాయని కేంద్ర గణాంకశాఖ తాజాగా విడుదల చేసిన 'కుటుంబ వినియోగ వ్యయం-2023-24' నివేదిక స్పష్టం చేసింది. కొత్త గృహ వినియోగ సర్వే డేటా అంతకు ముందు సంవత్సరం కంటే ఆహార పదార్థాలపై వ్యయం పెరిగిందని వెల్లడించింది. ఈ సర్వే గతేడాదికి సంబంధించినది. ఈ సంవత్సరం డేటా



కనుక వస్తే ధరల వికటాట్టహాసం మరింత ఆవిష్కృతం అవుతుంది. 2023-24లో కుటుంబ నెలవారీ ఖర్చుల్లో గ్రామీణులు ఆహారం కోసం చేసిన ఖర్చు 47.04 శాతం కాగా అంతకు ముందు సంవత్సరం ఆ వ్యయం 46.40 శాతంగా ఉంది. నిరుడు పట్టణ వాసుల్లో ఆహారం కోసం చేసిన ఖర్చు 39.68 శాతం కాగా మునుపటి ఏడాది అది 39.17 శాతం. కుటుంబాల ఆహార ఖర్చు అంతకంతకూ పెరగడమంటే దానర్థం నిత్యావసరాలైన బియ్యం, ఉప్పు, పప్పు, చక్కెర, వంట నూనె, కూరగాయల ధరలు పెరుగుతున్నాయనే. ధరల పెరుగుదల ఆహార ద్రవ్యోల్బణం పెరుగుదల తీవ్రతను సూచిస్తోంది. పెరుగుతోందన్నది వాస్తవ చిత్రం.పోషకాహార లోపం వలన చిన్నారుల్లో, మహిళల్లో ఎదురవుతున్న ఆరోగ్య సమస్యలు రోజూ చర్చించుకుంటున్నవే. ప్రపంచ ఆకలి సూచిలో భారత దేశం స్థానం ఎక్కడో చిట్ట చివరన కునారిల్లుతోంది. కొన్నేళ్లుగా మన స్థానంలో ఎలాంటి మార్పు లేదు. 2030 నాటికి ఆకలి లేని ప్రపంచాన్ని సాధించాలని ఐక్యరాజ్యసమితి నిర్దేశిరచిన లక్ష్యం సమీప భవిష్యత్తులో నెరవేరే జాడ కనిపించట్లేదు. ఈ పరిస్థితుల్లో ఆహార వస్తువుల ధరల పెరుగుదల, ప్రమాదకర స్థాయికి ఆహార ద్రవ్యోల్బణం ప్రజలను ఇంకా ఆహారాన్ని దూరం చేస్తుంది.ఆహారంపై ఖర్చు గడచిన పన్నెండేళ్లల్లో, సంవత్సర సంవత్సరానికీ పెరుగుదల రేటు అంత పెద్దది కానప్పటికీ, మునుపటి సంవత్సరంనాటి ద్రవ్యోల్బణం పెరుగుదల రేటుతో పోల్చితే గృహ వినియోగ అంశాలను ప్రభావితం చేశాయని నివేదిక తెలుపుతోంది. ఏ గణాంకాలను ఏ రకంగా విశ్లేషించినా వాస్తవంలో జనసామాన్యానికి ధరలు మంట పుట్టిస్తున్నాయని, వారు ఆహారం కోసం చేసే ఖర్చు ధిక ఆహార ద్రవ్యోల్బణం అధిక రిటైల్ ద్రవ్యోల్బణానికి దారి తీస్తుంది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) వడ్డీ రేట్లు తగ్గించకుండా అడ్డుకునేలా చేస్తుంది. వడ్డీ రేట్ల తగ్గింపునకు ఆహార ద్రవ్యోల్బణాన్ని పరిగణనలోకి తీసుకోరాదన్న డిమాండ్ ప్రముఖంగా ముందుకొస్తోంది. ప్రస్తుతానికి దానిపై ఆర్‌బిఐ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు.

## పెరుగుతున్న క్యాన్సర్ పేషెంట్లు

### ప్రభుత్వ పరంగా అందని సంపూర్ణ వైద్యం

### ప్రైవేట్ ఆస్పత్రలకు వెళ్లలేక మృత్యువాత


విజయవాడ ,డిసెంబర్ 31 (అక్షరం న్యూస్)

ఇటీవలి కాలంలో క్యాన్సర్ రోగుల సంఖ్య రోజురోజుకూ పెరుగు తుండడం కలవరపెడుతున్నది.అందులో చాలా మందికి పూర్తి స్థాయిలో వైద్యం అందక మృత్యువాత పడుతుండడం ఆందోళన కలిగిస్తున్నది. వైద్య చికిత్స కోసం ఖర్చు భరించే స్తోమత లేకపోవడం.. ఇతర ప్రాంతాల్లోని ప్రభుత్వ దవాఖానలకు వెళ్లే పరిస్థితి లేకపోవడం నిరుపేద రోగుల ప్రాణాల మీదకు వస్తున్నది.

ఈ నేపథ్యంలో క్యాన్సర్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులు ప్రభుత్వ రంగంలో ఏర్పాటు చేయడం ముఖ్యం. క్యాన్సర్ కారకాలపైనా ప్రజలకు అవగాహన కల్పించాల్సి ఉంది. ఉభయ తెలుగు రాష్ట్రాల్లోక్యాన్సర్ రోగుల సంఖ్యం టేటా పెరుగుతున్నది. ప్రభుత్వ ప్రధాన దవాఖానతోపాటు వివిధ ప్రైవేట్ వైద్యశాలల్లో ఏటా చికిత్స పొందుతున్న రోగులను పరిశీలిస్తే ఈ విషయం స్పష్టమవుతున్నది. గతంతో పోలిస్తే ఇప్పుడు క్యాన్సర్ ఆస్పత్రులు కిటకిటాడుతున్నాయి. అలాగే వ్యాధి ఎంతలా విస్తరిస్తున్నదో నివేదికలను బట్టి అర్థమవుతుంది. క్యాన్సర్ రోగుల సంఖ్య ఏటేటా పెరుగుతున్న క్రమంలో స్థానికంగా ప్రభుత్వ వైద్యం పూర్తి స్థాయిలో అందుబాటులో లేక నిరుపేద రోగులు ఇబ్బందులు పడాల్సి వస్తున్నది. ప్రైవేట్ దవాఖానల్లో చికిత్స చేయించుకుంటే ఆర్థిక భారం తప్పడం లేదు

# చిత్రోదయం

## 2025 లక్కీ ఇయర్ : నిధి అగర్వాల్



వచ్చే ఏడాది ఆడియన్స్‌కి డబుల్ ట్రీట్ ఇవ్వనున్నది అందాలభామ నిధి అగర్వాల్. ఒకే ఏడాది ఇద్దరు సూపర్‌స్టార్లతో రెండు పానిండియా సినిమాల్లో ఆమె మెరవనున్నది. అందులో ఓ సినిమా పవన్‌కల్యాణ్ 'హరిహర వీరమల్లు' కాగా, రెండో సినిమా ప్రభాస్ 'రాజా సాబ్'. ఈ సందర్భంగా ఆమె ఆనందాన్ని వ్యక్తం చేస్తూ.. 'పవన్ సార్‌తో 'హరిహర వీరమల్లు'లో నటించడం చాలా ఆనందంగా ఉంది. అసలు ఆయనతో స్క్రీన్ షేర్ చేసుకోవడం గర్వకారణం కూడా. ఇక 'రాజా సాబ్'లో ప్రభాస్ సార్‌తో కలిసి నటించడం మరిపోలేని అనుభూతి. సినిమాకోసం టీమ్ మొత్తం డెడికేటెడ్‌గా పనిచేస్తున్నారు. ఈ రెండు పాన్‌ఇండియా సినిమాలూ 2025లోనే విడుదల కానున్నాయి. అందుకే 2025 నా లక్కీ ఇయర్. వీటితో పాటు వచ్చే ఏడాది తెలుగు, తమిళంలో మరికొన్ని సర్‌ప్రైజింగ్ మూవీస్‌లో నటిస్తున్నాను. వాటి గురించి త్వరలో తెలియజేస్తా.' అన్నారు నిధి అగర్వాల్.

## ఆ ట్రెండ్‌ను అంగీకరించాల్సిందే..? : మోహన్‌లాల్



సీనియర్ హీరోలు తమ చిత్రాల్లో యువ నాయికలతో జోడీ కట్టడం, తెరపై వారితో రొమాన్స్ పండించడం భారతీయ చిత్రసీమలో సాధారణమే. అయితే ఈ ధోరణి పట్ల అసంతృప్తి వ్యక్తం చేసేవాళ్లు చాలా మంది కనిపిస్తారు. అరవై, డబ్బు ఏళ్లు దాటిన హీరోలు కూడా అప్పుడే ఇండస్ట్రీలోకి వచ్చిన యువ కథానాయికలతో ఆడిపాడటం ఏంటనే విమర్శలు కూడా వస్తుంటాయి. తాజాగా వీటిపై మలయాళ అగ్ర హీరో మోహన్‌లాల్ స్పందించారు. చక్కటి ఆరోగ్యం, తెరపై ఫిట్‌గా కనిపిస్తామనే ఆత్మవిశ్వాసం ఉంటే కథానాయకులకు వయసు ఏమాత్రం సమస్య కాబోదని చెప్పారు. స్టార్‌డమ్ సంపాదించుకున్న హీరోలు ఇండస్ట్రీలో చాలా కాలం రాణిస్తారు కాబట్టి ఈ విషయం గురించి ఆలోచించొద్దన్నారు. ఆయన మాట్లాడుతూ 'ఈ ట్రెండ్ ఇండస్ట్రీలో ఎన్నో ఏళ్ల నుంచి ఉంది. ఆరోగ్యం సహకరిస్తే వందేళ్ల వరకైనా నటించొచ్చు. నటీనటులకు పాత్రల ఎంపిక చాలా ప్రధానం. క్యారెక్టర్‌లో కంఫర్టబుల్‌గా ఫీల్ అవడం ముఖ్యమైన అంశం. వీటి ఆధారంగానే తమ పక్కన నటించే వారి గురించి నిర్ణయం తీసుకోవాలి. ప్రేక్షకుల ఆదరణ ఉంటే ఇలాంటి విషయాల గురించి పెద్దగా పట్టించుకోవాల్సిన అవసరం లేదు' అని చెప్పారు. ఇటీవలే ఆయన పాన్ ఇండియా ఫాంటసీ చిత్రం 'బరోజ్' ప్రేక్షకుల ముందుకొచ్చింది.

## ఈ ఏడాదిలో ఇదే బెస్ట్ మూవీ.. జాన్వీ కపూర్

తమిళ అగ్ర కథానాయకుడు శివ కార్తికేయన్, నటి సాయి పల్లవి ప్రధాన పాత్రల్లో నటించిన రీసెంట్ బ్లాక్ బస్టర్ అమరన్ . ఇండియాస్ మోస్ట్ ఫియర్‌లెస్ అనే పుస్తకంలోని మేజర్ వరదరాజన్ కథ ఆధారంగా వచ్చిన ఈ సినిమాకు రాజ్‌కుమార్ పెరియస్వామి దర్శకత్వం వహించారు. దీపావళి కానుకగా అక్టోబర్ 31న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్‌గా నిలిచిన విషయం తెలిసిందే. శివ కార్తికేయన్ కెరీర్‌లో బిగ్గెస్ట్ హిట్‌గా నిలవడమే కాకుండా రూ.300 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. తాజాగా ఈ చిత్రానికి బాలీవుడ్ స్టార్ నటి జాన్వీకపూర్ రివ్యూ ఇచ్చారు. ఈ ఏడాది 'అమరన్' బెస్ట్ మూవీ అని పేర్కొన్నారు. ఈ మేరకు ఇన్‌స్టా వేదికగా తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. 'అమరన్' చిత్రాన్ని చూడటం కాస్త ఆలస్యమైనట్లు చెప్పుకొచ్చారు. ఈ చిత్రంలోని ప్రతీ సన్నివేశం తన హృదయాన్ని కదిలించిందని.. ఒక మంచి సినిమాతో ఈ ఏడాదిని ముగించినట్లు జాన్వీ తన స్టోరీస్‌లో రాసుకొచ్చింది. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్ అవుతోంది.

## మనల్ని ప్రేమించే వాళ్లు ఉన్నప్పుడు.. డ్రగ్స్ ఎందుకు..?

**వీడియో రిలీజ్ చేసిన ప్రభాస్**



న్యూ ఇయర్ వేళ సినీ నటుడు ప్రభాస్ ప్రత్యేక వీడియో రిలీజ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం తరఫున డ్రగ్స్‌పై అవగాహన కల్పిస్తూ ఒక వీడియోను విడుదల చేశారు. అందులో డ్రగ్స్‌తో కలిగే అనర్థాలను వివరించారు. లైఫ్‌లో మనకు బోలెడన్ని ఆనందాలు ఉన్నాయని.. జీవితంలో కావాల్సినంత ఎంటర్‌టైన్‌మెంట్ ఉందని ప్రభాస్ తెలిపారు. మనల్ని ప్రేమించే, మన కోసం బతికేవాళ్లు ఉన్నప్పుడు.. జీవితాన్ని నాశనం చేసే డ్రగ్స్ అవసరమా డార్లింగ్స్ అని ప్రశ్నించారు. మాదక ద్రవ్యాలకు నో చెప్పాలని పిలుపునిచ్చారు. మీకు తెలిసిన వాళ్లు ఎవరైనా డ్రగ్స్‌కు బానిసలు అయితే టోల్‌ఫ్రీ నంబర్ 8712671111కు కాల్ చేయాలని సూచించారు. డ్రగ్స్ బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. బాధితులు కోలుకునేలా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని స్పష్టం చేశారు.

## గత సినిమాలు మైమరించేలా

### త్రివిక్రమ్, అల్లుఅర్జున్ సినిమా : నాగఅశ్వీన్



వివాదాల సంగతెలావున్నా.. కెరీర్ పరంగా మాత్రం గుర్తుండిపోయే విజయాన్ని అందుకున్నారు అల్లు అర్జున్. ఆయన సృష్టించబోయే రికార్డే ప్రస్తుత మూవీ మేకర్లందరి టార్గెట్ అయ్యేలా ఉంది. ఏదేమైనా 'పుష్ప 2'తో దేశం మొత్తం తనపైపు చూసేలా చేశారు బన్నీ. ఆయన చేయబోయే సినిమాపై కూడా అంచనాలు ఇప్పుడు భారీ స్థాయిలో ఉంటాయి. త్రివిక్రమ్ శ్రీనివాస్‌తో తన తాజా ప్రాజెక్ట్‌ని ఇప్పటికే అధికారికంగా ప్రకటించారు బన్నీ. కాగా, ఈ సినిమా ఎప్పుడు స్టార్ట్ అవుతుంది? రిలీజ్ ఎప్పుడు? ఇవి ఇప్పుడు మిలియన్ డాలర్ల ప్రశ్నలు. వీటికి ఆ చిత్ర నిర్మాత సూర్యదేవర నాగవంశీ ఇటీవలే సమాధానమిచ్చారు. త్వరలోనే బన్నీ, త్రివిక్రమ్ కూర్చుని పాత్ర గెటప్, సినిమా సెటప్ విషయాలు చర్చిస్తారు. 2025 మధ్యలో ఈ సినిమా షూటింగ్ స్టార్ట్ చేస్తాం. 2026 చివర్లో రిలీజ్ చేస్తాం. మారిన బన్నీ ఇమేజ్ దృష్ట్యా.. పానిండియా స్థాయిలో సినిమా ఉంటుంది. బన్నీ, త్రివిక్రమ్ కలయికలో వచ్చిన గత చిత్రాలను మరిపించేలా అద్భుతమైన కథతో ఈ సినిమాను నిర్మించనున్నాం' అని తెలిపారు.

## బాలయ్యబాబుతో రాంచరణ్ సందడి



నందమూరి బాలకృష్ణ వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్న సూపర్ హిట్ టాక్ షో 'అన్‌స్టాపబుల్ విత్ ఎన్‌బీకే'. ఇప్పటికే మూడు సీజన్‌లు విజయవంతంగా కంప్లీట్ చేసుకున్న ఈ షో నాలుగో సీజన్‌లో అడుగుపెట్టిన విషయం తెలిసిందే. ఈ సీజన్‌లో ఇప్పటికే పలువురు స్టార్స్ సందడి చేశారు. తాజాగా ఈ షోలో గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ సందడి చేసేందుకు రెడీ అయ్యారు. ఇందులో భాగంగా షో షూటింగ్‌లో రామ్ చరణ్ పాల్గొన్నారు. 'సంక్రాంతికి వస్తున్నాం. డాకు మహారాజ్, గేమ్ ఛేంజర్‌తో ఇండస్ట్రీకి గ్రాండ్ సక్సెస్ ఇవ్వబోతున్నాం' అంటూ బాలకృష్ణ తెలిపారు. ఇందుకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. నాలుగో సీజన్‌లో ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ సీఎం నారా చంద్రబాబు నాయుడు, అల్లు అర్జున్, తమిళ నటుడు సూర్యలతో పాటు నవీన్ పొలిశెట్టి, వెంకటేశ్ తదితరులు వచ్చి సందడి చేసిన విషయం తెలిసిందే. దర్శకుడు అనిల్ రావిపూడి, నిర్మాత సురేశ్ బాబు వంటి వారు కూడా పాల్గొని వారి సినిమా ప్రమోషన్ చేశారు. ఇప్పుడు చరణ్ సందడి చేయబోతున్నారు. ఇది తెలుసుకున్న మెగా అభిమానులు తెగ ఖుషీ అవుతున్నారు. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, దిగ్గజ దర్శకుడు శంకర్ కాంబినేషన్‌లో వస్తున్న తాజా చిత్రం గేమ్ ఛేంజర్. ఈ సినిమాను అగ్ర నిర్మాత దిల్ రాజు నిర్మిస్తుండగా.. థమన్ సంగీతం అందిస్తున్నాడు. ఈ సినిమా సంక్రాంతి కానుకగా జనవరి 10న ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే..

## మరో వివాదంలో చిక్కుకున్న మంచు ఫ్యామిలీ



మంచు ఫ్యామిలీ మరో వివాదంలో చిక్కుకుంది. మంచు మనోజ్, మోహన్ బాబు మధ్య జరిగిన ఆస్తి వివాదం, ఆ తర్వాత జరిగిన పరిణామాలు తెలుగు రాష్ట్రాల్లో ఇటీవల సంచలనం సృష్టించాయి. ఆ విషయాలు ఇప్పుడిప్పుడే సద్దుమణుగుతున్నాయనగా.. మంచు ఫ్యామిలీ మరో వివాదంలో ఇరుక్కుంది. మంచు విష్ణు సిబ్బంది అడవి పందులను వేటాడటం ఇప్పుడు వైరల్‌గా మారింది. హైదరాబాద్ జల్‌పల్లిలోని అటవీ ప్రాంతంలో మంచు విష్ణు మేనేజర్ కిరణ్ చిట్ట అడవి పందులను వేటాడాడు. వేటాడిన అడవి పందిని ఎలక్ట్రీషియన్ దేవేంద్ర ప్రసాద్ బంధించి తీసుకొచ్చాడు. అడవి పందిని వేటాడి తీసుకెళ్లినట్లు మేనేజర్ కిరణ్, ఎలక్ట్రీషియన్ ప్రసాద్‌పై ఇప్పటికే పలు ఆరోపణలు వచ్చాయని మంచు మనోజ్ తెలిపారు. వారిద్దరి చర్యలను తప్పుబడుతూ పలుమార్లు అభ్యంతరాలు కూడా వ్యక్తం చేశానని చెప్పారు. అయినప్పటికీ వారిద్దరూ పట్టించుకోకుండా ఇలాగే చేశారని చెప్పారు. ఇదిలా ఉంటే మంచు విష్ణు సిబ్బంది అడవి పందులను బంధించి తీసుకెళ్తున్న వీడియోలు ఇప్పుడు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారాయి. వీటిపై నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అడవి పందులను వేటాడిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## తన వల్లే ఈ అవకాశం వచ్చింది

**సమంతకు థాంక్స్ చెప్పిన క్రీర్తిసురేష్**

మహానటి' సినిమాతో తెలుగుతోపాటు తమిళంలోనూ సూపర్ ఫేం సంపాదించుకుంది నేషనల్ అవార్డు విన్నింగ్ బ్యూటీ కీర్తి సురేశ్ . తెలుగు, తమిళంలో వరుస చిత్రాలతో బిజీగా మారిపోయింది. ఇటీవలే బాలీవుడ్‌లోకి కూడా ఎంట్రీ ఇచ్చిన విషయం తెలిసిందే. వరుణ్ ధావన్‌తో కలిసి 'బేబీ జాన్' చిత్రంలో నటించింది. ఈ చిత్రం క్రిస్మస్ కానుకగా ఈనెల 25న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ క్రమంలో 'బేబీ జాన్' చిత్రంలో అవకాశం గురించి మహానటి తాజాగా ఓ ఇంటర్వ్యూలో బయటపెట్టింది. స్టార్ నటి సమంత కారణంగానే తనకు 'బేబీ జాన్' చిత్రంలో నటించే గొప్ప అవకాశం వచ్చిందని సంతోషం వ్యక్తం చేసింది. ఈ మేరకు సామ్‌కు థ్యాంక్స్ చెప్పింది. 'బేబీ జాన్' చిత్రం 'తెరి' సినిమాకు రీమేక్‌గా రూపొందించిన విషయం తెలిసిందే. దీని తమిళ వెర్షన్‌లో హీరోయిన్‌గా సామ్ నటించింది. ఈ చిత్రం హిందీ రీమేక్ చేయాలని భావించిన చిత్ర బృందం సమంతను సంప్రదించగా.. సామ్ తన పేరును సూచించిందని కీర్తి సురేశ్ తాజాగా వెల్లడించింది. తమిళంలో సమంత పోషించిన పాత్రను హిందీలో తాను చేయడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపింది. ఈ సినిమాతో బాలీవుడ్‌కు ఎంట్రీ ఇవ్వడం ఎప్పటికీ మర్చిపోలేని అనుభూతి అని పేర్కొంది. ఈ సినిమా కోసం సమంత తన పేరు చెప్పగానే తాను భయపడ్డానని%ౌ% అయితే సమంత తనకు ఎంతో మద్దతు ఇచ్చిందని పేర్కొంది. సమంత ఇచ్చిన ధైర్యంతోనే సినిమాను పూర్తి చేశానని చెప్పుకొచ్చింది. ఈ విషయంలో సమంతకు కీర్తి సురేశ్ కృతజతలు తెలిపింది.

# విమర్శలు ఎదుర్కొంటున్న ప్రముఖ ఆటగాళ్లు




## ప్రసిద్ధ ఆటగాళ్లుకు కలిసిరాని 2024

2024 చాలా మంది స్టార్ క్రికెటర్లకు వారి ప్రదర్శన పరంగా విమర్శలు ఎదుర్కొంటున్నారు. వీరిలో భారత దిగ్గజాలు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మతోపాటు ఇతర ప్రసిద్ధ ఆటగాళ్లు ఉన్నారు. ఈ ఆటగాళ్ళు 2024లో వారి ప్రదర్శనతో అభిమానులను నిరాశపరచడమే కాకుండా, అవసరమైనప్పుడు తమ జట్టుకు సహాయం చేయలేక చేతులెత్తేశారు. ఈ క్రికెటర్లు 2025లో బలమైన పునరాగమనం చేస్తారని ఆశిద్దాం. భారత దిగ్గజ బ్యాట్స్‌మెన్ విరాట్ కోహ్లీకి ఈ ఏడాది పీడకలలా మారింది. అతను మొత్తం మూడు ఫార్మాట్లలో 32 ఇన్నింగ్స్‌లలో 655 పరుగులు మాత్రమే చేశాడు. అతని సగటు 21.83గా ఉంది. ఈ సమయంలో అతను ఒక సెంచరీ, రెండు అర్ధసెంచరీలు మాత్రమే చేశాడు. భారత కెప్టెన్ రోహిత్ శర్మ పరిస్థితి కూడా అలాగే ఉంది. రోహిత్ శర్మ ఈ ఏడాది అన్ని ఫార్మాట్లలో కలిపి 28 మ్యాచ్‌లు ఆడి మొత్తం 1154 పరుగులు చేశాడు. అతని బ్యాట్ నుంచి కేవలం రెండు సెంచరీలు మాత్రమే వచ్చాయి. అతను ఖచ్చితంగా ఈ సంవత్సరం భారతదేశాన్ని టీ20 ప్రపంచ ఛాంపియన్‌గా నిలబెట్టాడు. అయితే, రోహిత్ తన బ్యాటింగ్‌లో మాత్రం కష్టపడుతున్నాడు. భారత కెప్టెన్ రోహిత్ శర్మ పరిస్థితి కూడా అలాగే ఉంది. రోహిత్ శర్మ ఈ ఏడాది అన్ని ఫార్మాట్లలో కలిపి 28 మ్యాచ్‌లు ఆడి మొత్తం 1154 పరుగులు చేశాడు. అతని బ్యాట్ నుంచి కేవలం రెండు సెంచరీలు మాత్రమే వచ్చాయి. అతను ఖచ్చితంగా ఈ సంవత్సరం భారతదేశాన్ని టీ20 ప్రపంచ ఛాంపియన్‌గా నిలబెట్టాడు. అయితే, రోహిత్ తన బ్యాటింగ్‌లో మాత్రం కష్టపడుతున్నాడు. బంగ్లాదేశ్ ఆటగాడు నజ్ముల్ హొస్సేన్ శాంటో 2024లో అన్ని ఫార్మాట్లలో 25 సగటుతో 961 పరుగులు చేశాడు. కాగా, అతను 34 మ్యాచ్‌లు ఆడాడు. టెస్టులో ఎనిమిది మ్యాచ్‌ల్లో కేవలం 317 పరుగులు మాత్రమే చేశాడు. అతని సగటు 21 మాత్రమే. అంతే కాకుండా తన కెప్టెన్సీలో కూడా అద్భుతాలు చేయలేకపోయాడు. మిస్టరీ స్పిన్నర్‌గా పేరొందిన పాకిస్థాన్ ఆటగాడు అబ్రార్ అహ్మద్ అన్ని ఫార్మాట్లలో కలిపి 20 వికెట్లు మాత్రమే తీశాడు. కాగా, అతను 13 మ్యాచ్‌లు ఆడాడు. టీ20లో అతని ఆటతీరు బాగానే ఉంది. కానీ, టెస్టుల్లో అతను రాణించలేకపోయాడు. ఆ తర్వాత అతను టెస్టు జట్టు నుంచి కూడా నిష్క్రమించే మార్గం వెతకాల్సి వచ్చింది. ఈ జాబితాలో దక్షిణాఫ్రికా స్టార్ వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ క్వింటన్ డి కాక్, యువ ఫాస్ట్ బౌలర్ గెరాల్డ్ కోయెట్జీ కూడా ఉన్నారు. 2024లో టి-20 ఇంటర్నేషనల్‌లో డి కాక్ ప్రదర్శన చాలా పేలవంగా ఉంది. 12 మ్యాచ్‌ల్లో 307 పరుగులు మాత్రమే చేశాడు. అతని సగటు 25.58. దక్షిణాఫ్రికా యువ బౌలర్ గెరాల్డ్ కోయెట్జీ తన ప్రదర్శనలో నిలకడను ప్రదర్శించడంలో విఫలమయ్యాడు. 2024లో అన్ని ఫార్మాట్లలో 7 మ్యాచ్‌ల్లో 10 వికెట్లు మాత్రమే తీశాడు.

# ఛాంపియన్స్ ట్రోఫీలో సూర్యకుమార్‌కు జట్టులో చోటు ..




భారత స్టార్ బ్యాట్స్‌మన్ సూర్యకుమార్ యాదవ్ టీ20లో మాజిక్ చూపించినా, వన్డే ఫార్మాట్‌లో తన ప్రదర్శనతో నిరాశపరుస్తున్నాడు. ఇటీవల జరిగిన టోర్నీల్లో సూర్య పేలవ ప్రదర్శన చూపించి ఛాంపియన్స్ ట్రోఫీ జట్టులోకి రావడం అనుమానాస్పదమైంది. అతని ఫార్మ్ బలపడితేనే భవిష్యత్తులో సూర్య తన స్థానం నిలబెట్టుకోవచ్చు. ఇంతకీ, ఛాంపియన్స్ ట్రోఫీకి సూర్యకుమార్ జట్టులో చోటు దక్కించుకుంటాడా అనే ప్రశ్న అభిమానుల్లో నెలకొంది. భారత క్రికెట్ స్టార్ సూర్యకుమార్ యాదవ్‌ను టీ20ల అత్యుత్తమ బ్యాట్స్‌మన్‌గా పేరొందాడు, కానీ వన్డేల్లో అతని ప్రదర్శన అంతంత మాత్రంగానే ఉంది. టీ20లో మ్యాచ్ విన్నర్‌గా పేరు తెచ్చుకున్న సూర్య, వన్డేల్లో తన స్కోర్లు నిలకడగా లేక జట్టుపై ఒత్తిడి పెంచుతున్నాడు. 2023 ప్రపంచకప్‌లో సూర్య జట్టులో చోటు దక్కించుకున్నా, కీలక మ్యాచుల్లో ఫ్లాప్‌గా నిలిచాడు. ఫైనల్ మ్యాచ్‌లో భారత్‌పై భారీ అంచనాలు ఉన్నప్పుడు, అతను తక్కువ స్కోరుతో ఔటవ్వడంతో జట్టు గెలుపు అవకాశాలు తగ్గిపోయాయి. అయితే, ఛాంపియన్స్ ట్రోఫీ 2025 కోసం సూర్య తను అర్హత పొందుతాడా అనేది ప్రస్తుత టాపిక్. విజయ్ హజారే, ముస్తాక్ అలీ టోర్నీలో సూర్య ప్రదర్శనలు ఆశించినంత స్థాయిలో లేవు. ఐతే, క్రికెట్ అనేది అవకాశాల గేమ్. సూర్య తను ఫార్మ్ తిరిగి పొందితే, అతను భారత జట్టులో తన స్థానం పునరుద్ధరించుకోవచ్చని అభిమానులు ఆశిస్తున్నారు. ఈ ఫార్మాట్‌లో తన స్థిరత్వాన్ని మెరుగుపరచడమే ఇప్పుడు సూర్యకుమార్ యాదవ్‌కు అసలైన సవాల్. ఛాంపియన్స్ ట్రోఫీ జట్టులో అతని పేరు చేర్చుతారా? లేక, క్రికెట్ ఆరంగేట్రంలో అతను తగినంత ప్రామాణికత చాటకపోతే జట్టుకు నిష్క్రమణ జరుగుతుందా? అనేది చూడాలి.

# బాగా క్రికెట్ ఆడితే పీఆర్ అవసరం రాదు




### టీమిండియా దిగ్గజ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ

సోషల్ మీడియా, పబ్లిక్ రిలేషన్స్(పీఆర్) ప్రచారాలపై టీమిండియా దిగ్గజ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. బాగా ఆడితే ఎలాంటి పీఆర్ అవసరం లేదన్నాడు. అనామక ఆటగాడిగా భారత క్రికెట్‌లో ఎంట్రీ ఇచ్చిన ధోనీ అసాధారణ ప్రదర్శనతో టీమిండియా కెప్టెన్‌గా ఎదిగాడు. తన సారథ్యంలో భారత్‌ను మూడు సార్లు విశ్వవిజేతగా నిలబెట్టి ఈ ఘనత సాధించిన తొలి కెప్టెన్‌గా చరిత్రకెక్కాడు. 2007 టీ20 ప్రపంచకప్, 2011 వన్డే ప్రపంచకప్, 2013 ఛాంపియన్స్ ట్రోఫీలో ధోనీ సారథ్యంలోనే టీమిండియా గెలుచుకుంది. దాంతోనే ధోనీకి విపరీతమైన పాపులారిటీ సొంతమైంది. ప్రపంచవ్యాప్తంగా అతనికి అభిమానులు ఉన్నారు. అంతర్జాతీయ క్రికెట్‌కు దూరమైన ఐదేళ్లు అవుతున్నా అతని చరిష్మా తగ్గడం లేదు. కేవలం ఐపీఎల్‌లో మాత్రమే కొనసాగుతున్న ధోనీ బ్రాండ్ వాల్యూ కోహ్లీతో సమంగా ఉంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ధోనీని పీఆర్ మేనేజ్‌మెంట్ గురించి ప్రశ్నించగా ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. 'నేనెప్పుడూ సోషల్ మీడియాకు పెద్ద అభిమానిని కాదు. 2004లో నేను అంతర్జాతీయ క్రికెట్‌లోకి అడుగుపెట్టాను. ఆ సమయంలో ట్విటర్ అప్పుడప్పుడే పాపులర్ అవుతోంది. ఆ తర్వాత ఇన్‌స్టాగ్రామ్ వచ్చింది. మనం కూడా పీఆర్ క్యాంపెయిన్ చేద్దామని నా మేనేజర్లంతా చెప్పేవారు. అయితే నేను వద్దన్నాను. నేను క్రికెట్ బాగా ఆడితే ఎలాంటి పీఆర్ అవసరం రాదాని వారికి చెప్పాను.'అని ధోనీ చెప్పుకొచ్చాడు. సోషల్ మీడియా రాజ్యమేలుతున్న ఈతరంలో ప్రతీ ఒక్కరు పీఆర్ మేనేజ్‌మెంట్ చేస్తున్నారు. ముఖ్యంగా రాజకీయ నాయకులు, సినీ, క్రికెట్ సెలెబ్రిటీలు తమ పాపులారిటీని పెంచుకోవడానికి పీఆర్‌లను నియమించుకుంటున్నారు. సెలెబ్రిటీలకు సంబంధించిన విషయాలను సోషల్ మీడియా, మీడియా వేదికగా ప్రచారం చేయడమే పీఆర్‌ల పని. 2004లో బంగ్లాదేశ్‌తో జరిగిన వన్డే మ్యాచ్‌తో ధోనీ అంతర్జాతీయ క్రికెట్‌లోకి అడుగుపెట్టాడు. ఫస్ట్ మ్యాచ్‌లోనే ధోనీ డకౌటయ్యాడు. వైజాగ్ వేదికగా పాకిస్థాన్‌తో జరిగిన వన్డేలో విధ్వంసకర శతకంతో తన స్థానాన్ని పదిలం చేసుకున్నాడు. ఆ క్షణం నుంచి ధోనీ వెనుదిరిగి చూసుకోలేదు. 2019 వన్డే ప్రపంచకప్‌లో న్యూజిలాండ్‌తో జరిగిన సెమీఫైనల్లో చివరి మ్యాచ్ ఆడాడు. యాదృశ్చికమో ఏమో కానీ ఆ మ్యాచ్‌లో కూడా ధోనీ రనౌటయ్యాడు. 2020 ఆగస్ట్ 15న ధోనీ అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. అప్పటి నుంచి కేవలం ఐపీఎల్ మాత్రమే ఆడుతున్నాడు.

# రోహిత్, కోహ్లీలకు విశ్రాంతినిచ్చేనా..?!

ఆస్ట్రేలియాతో ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో టీమిండియా దారుణంగా విఫలమైంది. తొలి టెస్ట్ విజయంతో ఘనంగా ఈ సిరీస్ ప్రారంభించిన టీమిండియా.. ఆ తర్వాత మూడు మ్యాచ్‌ల్లోనూ తేలిపోయింది. ముఖ్యంగా టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ, మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీలు దారుణంగా విఫలమయ్యారు. ఈ సిరీస్‌లో ఇప్పటి వరకు ఐదు ఇన్నింగ్స్‌లు ఆడిన రోహిత్ శర్మ 31 పరుగులు మాత్రమే చేశాడు. ఇందులో ఒక్కసారి కూడా డబుల్ డిజిట్ స్కోర్ చేయలేదు. మరోవైపు విరాట్ కోహ్లీ పెర్త్ టెస్ట్ సెంచరీ మినహా మిగతా మ్యాచ్‌ల్లో స్థాయికి తగ్గ ప్రదర్శన కనబర్చలేదు. ప్రతీ ఇన్నింగ్స్‌లో ఔట్ సైడ్ ఆఫ్ స్టంప్ బాల్‌ను వెంటాడి పెవిలియన్ చేరాడు. ఈ సమస్యను కోహ్లీ అధిగమించలేకపోతున్నాడు. దాంతో ఈ ఇద్దర్నీ టెస్ట్ క్రికెట్ నుంచి తప్పుకోవాలని ఫ్యాన్స్ డిమాండ్ చేస్తున్నారు. లేదంటే రంజీ క్రికెట్ ఆడి ఫామ్ సాధించాలని సూచిస్తున్నారు. ప్రస్తుతం బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో ఆసీస్ 2-1తో ఆధిక్యంలో ఉంది. ఇరు జట్ల మధ్య జనవరి 3 నుంచి చివరి టెస్ట్ ప్రారంభం కానుంది. ఈ మ్యాచ్ జనవరి 7న ముగియనుంది. ఈ మ్యాచ్‌లో విజయం సాధిస్తే టీమిండియా డబ్ల్యూటీసీ ఫైనల్ అవకాశాలు సజీవంగా ఉంటాయి. ఓడితే మాత్రం టీమిండియా ఫైనల్ రేసు నుంచి తప్పుకుంటుంది. ఫిబ్రవరి 19 నుంచి ఛాంపియన్స్ ట్రోఫీ జరగనుంది. క్రికెట్ అభిమానులందరి ఫోకస్ ఈ టోర్నీపైనే ఉండనుంది. ఈ టోర్నీలోనే కోహ్లీ, రోహిత్ ఆడనున్నాడు. ఈ మెగా టోర్నీకి ముందు భారత్ సొంతగడ్డపై ఇంగ్లండ్‌తో మూడు టీ20, మూడు వన్డేల సిరీస్ ఆడనుంది. కోహ్లీ, రోహిత్ ఇప్పటికే అంతర్జాతీయ టీ20లకు రిటైర్మెంట్ ప్రకటించిన విషయం తెలిసిందే. దాంతో వారు ఫిబ్రవరి 6న జరిగే వన్డే సిరీస్‌తో రీఎంట్రీ ఇవ్వనున్నారు. ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు ఈ సిరీస్‌ను భారత్ వామప్‌గా భావిస్తోంది. అయితే ఈ సిరీస్ నుంచి కూడా రోహిత్, కోహ్లీలకు విశ్రాంతి కల్పిస్తారనే ప్రచారం జరుగుతోంది. ఈ విషయంపై బీసీసీఐ ఇప్పటికే నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

## హ్యాట్రిక్ సెంచరీలతో చెలరేగిన మయాంక్ అగర్వాల్




విజయ్ హజారే టోర్నీలో కర్ణాటక కెప్టెన్ మయాంక్ అగర్వాల్ జోరు కొనసాగుతోంది. పంజాబ్, అరుణాచల్ ప్రదేశ్‌తో జరిగిన మ్యాచ్‌ల్లో సెంచరీలు సాధించిన మయాంక్ ఇప్పుడు మూడో సెంచరీని నమోదు చేశాడు. హైదరాబాద్‌తో అహ్మదాబాద్‌లో జరుగుతున్న మ్యాచ్‌లో టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన కర్ణాటక ఓపెనర్‌గా మైదానంలోకి వచ్చిన మయాంక్ అగర్వాల్ అద్భుత బ్యాటింగ్‌ను ప్రదర్శించాడు. ఆరంభం నుంచే తన భీకర బ్యాటింగ్‌తో దృష్టిని ఆకర్షించిన వెటరన్ ఆటగాడు 112 బంతుల్లో 2 సిక్సర్లు, 15 ఫోర్లతో 124 పరుగులు చేశాడు. దీంతో ప్రస్తుత విజయ్ హజారే టోర్నీలో వరుసగా మూడు సెంచరీలు బాదిన హీరో అయ్యాడు. అంతకుముందు పంజాబ్‌పై 127 బంతుల్లో 139 పరుగులు చేశాడు. అరుణాచల్ ప్రదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో 45 బంతుల్లో అజేయంగా 100 పరుగులు చేశాడు. ఇప్పుడు మూరంకి కూడా హైదరాబాద్ పై టోటల్ కలెక్ట్ చేసింది.

## రెండో టీ20 మ్యాచ్ లో శ్రీలంకపై న్యూజిలాండ్ విజయం

### 45 పరుగుల తేడాతో శ్రీలంక చిత్తు

శ్రీలంకతో జరుగుతున్న మూడు టీ20ల సిరీస్‌లో న్యూజిలాండ్ 2-0తో సిరీస్ ను కైవసం చేసుకుంది. సోమవారం జరిగిన రెండో టీ20 మ్యాచ్ లో శ్రీలకంపై న్యూజిలాండ్ 45 పరుగుల తేడాతో విజయం సాధించింది. బే ఓవల్ లో టాస్ గెలిచిన శ్రీలంక బౌలింగ్ ఎంచుకుంది. దీంతో బ్యాటింగ్ దిగిన న్యూజిలాండ్ 20 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 186 పరుగులు చేసింది. కివీస్ బ్యాటర్లలో మార్క్ చాప్‌మన్ 29 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్ లతో 42 పరుగులు చేశాడు. ఓపెనర్ రాబిన్ సన్ 34 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్ లతో 41 పరుగులు చేశాడు. చివరల్లో వికెట్ కీపర్ మిచెల్ హె ధాటిగా ఆడాడు. 19 బంతుల్లో 41 పరుగులు చేసిన నాటౌట్ గా నిలిచాడు. 4 ఫోర్లు 2 సిక్స్ లో కొట్టాడు. ఫిలిప్స్ 23 పరుగులు చేయగా.. మిచెల్ 18 పరుగులు చేశాడు. లంక బౌలర్లలో హసరంగ 2 వికెట్లు పడగొట్టగా.. తుషర, పతిరన ఒక్కో వికెట్ తీశారు. 187 పరుగులు విజయలక్ష్యంతో బరిలోకి దిగిన శ్రీలంక 19.1 ఓవర్లలో 141 పరుగులకు ఆలౌట్ అయింది. మొదటగా లంక బ్యాటర్లు ధాటిగా ఆడారు. ఆ తర్వాత క్రమం తప్పకుండా వికెట్లు కోల్పోవడంతో ఓటమి పాలయ్యారు. కుశాల్ పెరారే 35 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్ లతో 48 పరుగులు చేశాడు. నిస్సాంక 28 బంతుల్లో 3 ఫోర్లు 2 సిక్స్ లతో 37 పరుగులు చేశాడు. అసలంక 27 పరుగులు చేయగా.. మిగతా వారంతా తక్కువ పరుగులకే ఔట్ అయ్యారు. కివీస్ బౌలర్లలో జాకాబ్ డుప్పీ 4 వికెట్లు తీయగా.. మ్యాట్ హెన్రీ, మిచెల్ సాంట్నర్ రెండేసి వికెట్లు పడగొట్టారు. బ్రాస్ వెల్, ఫ్లాక్స్ ఒక్కో వికెట్ తీశారు. మూడో టీ20 జనవరి 2న జరగనుంది. మొదటి టీ20లో కూడా శ్రీలంక ఓడిపోయింది. మొదటి బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ 8 వికెట్లకు 172 పరుగులు చేసింది. డారిల్ మిచెల్ 62, బ్రాస్ వెల్ 59 పరుగులు చేశారు. శ్రీలంక 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 164 పరుగులే చేసింది. నిస్సాంక 90 పరుగులు చేశాడు. అయినా జట్టును గెలిపించలేకపోయాడు.

## బ్యాట్స్ మెన్ వరుస తప్పులు చేస్తున్నారు

ఆస్ట్రేలియాతో జరుగుతున్న బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ ఐదు టెస్టుల సిరీస్ లో భారత బ్యాట్స్ మెన్ వరుస వైఫల్యాలతో ఇబ్బందులు పడుతున్నారు. టాప్ ఆర్డర్ లో ఓపెనర్ యశస్వీ జైశ్వాల్ ను మినహాయిస్తే నమ్మకమైన బ్యాట్స్ మెన్ కనిపించడం లేదు. ఆల్ రౌండర్ నితీష్ రెడ్డి సెంచరీతో ఆదుకోకపోతే మెల్ బోర్న్ టెస్టులో ఓటమి ఇంకెంత దారుణంగా ఉండేదో ఊహించలేని పరిస్థితి. ఈ దెబ్బకు కెప్టెన్ రోహిత్ శర్మ రిటైర్ అయ్యేందుకు సిద్ధమవుతున్నాడు. అయితే టీమిండియాకు ఇంత దుస్థితి ఎందుకు వచ్చింది, బ్యాట్స్ మెన్ వరుస తప్పిదాల వెనుక కారణం ఏంటి, రోహిత్ శర్మ సిడ్నీలో ఏం చేయాలి.. ఇలా పలు అంశాలపై టీమిండియా మాజీ కెప్టెన్ మహ్మద్ అజారుద్దీన్ మైఖేల్ పోర్టల్ తో ఎక్స్ క్లూజివ్ గా మాట్లాడారు. ముఖ్యంగా బ్యాట్స్ మెన్ వైఫల్యానికి గల కారణాన్ని అజారుద్దీన్ గుర్తించారు. అలాగే సిడ్నీ టెస్టులో టీమిండియా బ్యాట్స్ మెన్ ఏ అంశాలపై ఫోకస్ పెట్టాలో కూడా చెప్పేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఆస్ట్రేలియాతో టెస్టు సిరీస్ సమం చేయడం కష్టమైన పనే అని అజారుద్దీన్ తేల్చిచెప్పేశాడు. బ్యాట్స్ మెన్ వరుస తప్పులు చేస్తున్నారని, ముఖ్యంగా షాట్ల ఎంపికలో పొరబాట్లను మళ్లీ మళ్లీ చేస్తున్నారని తెలిపాడు. పరిస్థితులకు అనుగుణంగా మార్చుకోవడంలో వైఫల్యం, భాగస్వామ్యాలను నిర్మించడంలో అసమర్థత వంటి అంశాలు భారత్ కు అసలైన లోపాలుగా మారాయన్నారు. బోర్డర్-గవాస్కర్ ట్రోఫీని నిలబెట్టుకోవాలంటే భారత్ ఆటతీరుతో గణనీయంగా మార్పులు రావాల్సి ఉంటుందని అజారుద్దీన్ తెలిపారు. అలాగే సిరీస్ డ్రా చేసుకోవడం కూడా ఇప్పుడు కత్తిమీద సాము అన్నాడు. ఆస్ట్రేలియా కఠినమైన ప్రత్యర్థి అయినా భారత జట్టు కోలుకునే అవకాశం ఉందని, అయితే బ్యాటింగ్ లో రిపీట్ అవుతున్న సమస్యలను పరిష్కరిస్తేనే ఇది సాధ్యమని తేల్చిచెప్పేశాడు. ప్రస్తుత ఫామ్ బట్టి చూస్తే రోహిత్ శర్మకు సిడ్నీ టెస్టు మరింత కీలకం అవుతుందన్నాడు. అలాగే కోహ్లీ కూడా స్వింగ్ బంతుల్ని ఎదుర్కొనేందుకు క్రీజు బయటికి వెళ్లకుండా లోపలే ఉండి ప్రయత్నించాలని అజార్ సూచించాడు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609